# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,172 | పేజీలు -12 | మంగళవారం - 21 - ఏప్రిల్ - 2026 | వెల రూ.2/-


# మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లర్ ను పరిశీలించిన రేవంత్ రెడ్డి

## కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్‌ను పరిశీలించిన రేవంత్

**యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**కాటారంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్న సీఎం**





హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజీని మంత్రుల బృందంతో కలిసి స్వయంగా పరిశీలించారు. కుంగిపోయిన 7వ నంబర్ పిల్లర్‌తో పాటు పగుళ్లు ఇచ్చిన ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన సీఎం, తాజా పరిస్థితులపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం రాకముందే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల ప్రకారం యుద్ధప్రాతిపాదికన మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే ప్రాజెక్టుకు ఈ దుస్థితి పట్టిందని పరోక్షంగా సంకేతాలిస్తూనే, నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఈ పర్యటనలో ఆయన వెంట ఉన్నారు. మేడిగడ్డ పర్యటన అనంతరం కాటారంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు సీఎం చేరుకుంటారు. ఈ వేదిక నుంచే ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా భావిస్తున్న 'రైతు భరోసా' రెండో విడత నిధులను ఆయన విడుదల చేయనున్నారు.



## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ

- చాలాకాలంగా వేధిస్తున్న సమస్య.. పవన్‌కు జరిగిన సర్జరీ ఇదే!
- హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎండోస్కోపిక్ విధానంలో చికిత్స
- పది రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన
- చాలా ఏళ్లుగా సైనస్, ఇతర ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్


2లో

## హార్మూజ్ జలసంధి వద్ద భారత నౌకలపై కాల్పులు.. ఇరాన్ ఏమన్నదంటే?



2లో

- రెండు రోజుల క్రితం భారత జెండా కలిగిన నౌకలపై కాల్పులు
- కాల్పులు జరిపింది మా బలగాలేనా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి
- సంబంధిత సంస్థలు విచారణ చేపట్టాయన్న ఇరాన్



## డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు

- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు
- కోయంబత్తూరులో స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సమావేశం
- డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిపై విమర్శల వర్షం
- డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శలు
- ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు

## బీసీసీఐ కొత్త వ్యూహం.. ఒకేసారి రెండు భారత జట్లు.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో రెండో జట్టు!



2లో

- ఒకేసారి రెండు టీ20 జట్లను ఆడించేందుకు బీసీసీఐ ప్రణాళిక
- ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ సిరీస్ ఒకేసారి జరగడమే ఇందుకు కారణం
- 30-35 మంది ఆటగాళ్లతో బలమైన టాలెంట్ పూల్ ఏర్పాటుపై దృష్టి

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు

**మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన దక్షిణ కొరియా అధ్యక్షుడు**

- ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునేలా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం
- ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం



ఢిల్లీ: ప్రతి రంగంలోనూ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. మిగతా..2లో



## ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించాలని విజ్ఞప్తి
- మంత్రిగా అజారుద్దీన్‌కు సమీపిస్తున్న ఆరు నెలల గడువు
- నేడు సుప్రీంకోర్టులో విచారణ జరగనుండటంతో పెరిగిన ఉత్కంఠ

2లో




2లో

## రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!

- హీరో విజయ్‌కి హైకోర్టు నోటీసులు
- తిరుచ్చి, పెరంబూర్ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న విజయ్
- రెండు అఫిడవిట్‌లలో వేర్వేరు ఆస్తుల వివరాలు
- పేర్కొన్నారంటూ పిటిషన్
- విజయ్, ఈసీ, రిటర్నింగ్ అధికారులకు నోటీసులు జారీ

## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

**సునామీ హెచ్చరికలు జారీ చేసిన అధికారులు**



2లో

- తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చన్న జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ
- ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం

## కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ

**భూపాలపల్లి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం**

**రూ.198 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం**




హైదరాబాద్: కాళేశ్వరంలోని ఆలయ అభివృద్ధి పనులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి తొలుత కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ. 198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీకి చేరుకుని, ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కలిసి బ్యారేజీని పరిశీలిస్తారు. ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారు. అక్కడి నుంచి కాటారం మండలం నస్తూరిపల్లికి వెళ్తారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతారు. ఈ సభలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా రెండో విడత నిధులను విడుదల చేస్తారు.

# డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

## కోయంబత్తూరులో ఏపీ సీఎం చంద్రబాబు ప్రెస్ మీట్

- కోయంబత్తూరులో సీఎం చంద్రబాబు
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- మహిళా, డీలిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించిన డీఎంకే, కాంగ్రెస్‌పై ఆగ్రహం
- ఇండియా కూటమి చర్యల వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయాయని విమర్శ
- గతంలో ప్రగతిశీల రాష్ట్రమైన తమిళనాడు ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని వ్యాఖ్య
- తెలుగు గంగ తరహాలోనే గంగా-కావేరి నదుల అనుసంధానం జరగాలని ఆకాంక్ష




అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డీ-లిమిటేషన్ బిల్లులను వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే సహా ఇండియా కూటమి పార్టీలు మహిళలను ఓడించాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని కోయంబత్తూరులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మిగతా..2లో



2లో

## మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదు అంబటి రాంబాబు

- రాష్ట్రానికి శాశ్వత రాజధాని లేకపోవడానికి చంద్రబాబే కారణమన్న అంబటి
- తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని విమర్శ
- అవినీతి కోసం అమరావతిని వాడుకుంటున్నారని ఆరోపణ

## చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

- చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో
- ఆరు కీలక రంగాల్లో 20 ప్రధాన ప్రకటనలు
- 1000 కొత్త మినీ బస్సులు, ఏఐ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ
- మౌలిక వసతుల ప్రాజెక్టులకు కచ్చితమైన గడువులు
- రూ.10,000 కోట్లతో గ్లోబల్ సెంటర్, 20,000 ఉద్యోగాల కల్పన



తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు. మిగతా..2లో

## హర్ముజ్ జలసంధి వద్ద భారత నౌకలపై కాల్పులు.. ఇరాన్ ఏమన్నదంటే?

ఢిల్లీ: హర్ముజ్ జలసంధిలో ఇటీవల రెండు భారత నౌకలపై కాల్పులు జరిపిన ఘటనపై ఇరాన్ స్పందించింది. భారత జెండా కలిగిన నౌకలపై కాల్పులు జరిపింది తమ దళాలేనా అన్న అంశంపై దర్యాప్తు చేపట్టినట్లు ఇరాన్ వెల్లడించింది. ఈ మేరకు ఆ దేశ ప్రతినిధి ఇస్మాయిల్ బాఘాయి మాట్లాడుతూ, మా బలగాలే భారత నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయా అనే అంశంపై సంబంధిత సంస్థలు విచారణ చేపట్టాయని అన్నారు. హర్ముజ్ జలసంధిలో ఐఆర్‌జీసీ అనుమతి లభించిన అనంతరం ప్రయాణిస్తున్న రెండు భారత నౌకలపై కాల్పులు జరిగాయి. దీనితో ఆ రెండు నౌకలు తిరిగి పర్షియన్ గల్ఫ్‌లోకి వెళ్లిపోయాయి. ఒక నౌకలో 20 లక్షల బ్యారెళ్ల చమురు ఉంది. ఈ ఘటనపై భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీకి కేంద్రం సమన్లు జారీ చేసింది. ఇరాన్ జలసంధిని తెరిచినట్లు ప్రకటించిన తర్వాత ఈ నౌకలు బయల్దేరగా, వాటిపై కాల్పులు జరగడంతో భారత్ తీవ్రంగా స్పందించింది.

## బీసీసీఐ కొత్త వ్యూహం.. ఒకేసారి రెండు భారత జట్లు.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో రెండో జట్టు!

ఢిల్లీ: బీసీసీఐ టీ20 ఫార్మాట్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ షెడ్యూల్ బిజీగా మారుతున్న నేపథ్యంలో ఒకేసారి రెండు భారత జట్లను ఆడించేందుకు భారీ ప్రణాళిక రచిస్తోంది. ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వస్తున్న యువ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ, దాదాపు 30-35 మంది ఆటగాళ్లతో బలమైన పూల్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించింది. ఈ ఏడాది చివర్లో ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనుండటంతో ఈ ఆలోచనకు బీసీసీఐ పదును పెట్టింది. ఈ ప్రణాళిక గురించి బీసీసీఐకి చెందిన ఒక ఉన్నతాధికారి జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ రెండూ ఒకేసారి జరుగుతున్నాయి. కాబట్టి మనం రెండు టీ20 జట్లను ఆడించాల్సి ఉంటుంది. ఇప్పటి నుంచే 30-35 మంది ఆటగాళ్లతో కూడిన ఒక పూల్‌ను సిద్ధంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం" అని ఆయన వివరించారు. రాబోయే ఐర్లాండ్ పర్యటనలో కూడా పెద్ద స్క్వాడ్‌ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యూహం ఏషియన్ గేమ్స్ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగం కానుండటంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇది దీర్ఘకాలిక వ్యూహమని స్పష్టమవుతోంది. ఈ ప్రణాళికకు రాబోయే ఐర్లాండ్ పర్యటన ఒక పరీక్షా వేదికగా మారనుంది. అలాగే, సెప్టెంబర్‌లో అఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో యువ ఆటగాళ్ల సత్తాను పరీక్షించే అవకాశం ఉంది. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య, అంగ్‌క్రిష్ రఘువంశీ వంటి యువ కెరటాలతో పాటు రజత్ పటీదార్, ఆయుష్ బదోని పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆల్-రౌండర్ కోటాలో శశాంక్ సింగ్, అనుకుల్ రాయ్ వంటి వారికి అవకాశాలు దక్కవచ్చు. ఇక, బౌలింగ్‌లో రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, కార్తీక్ త్యాగి వంటి పేసర్లు రేసులో ఉన్నారు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ ముందున్నాడు. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తంమీద కేవలం 15 మంది ఆటగాళ్లపైనే కాకుండా, 35 మందితో ఒక బలమైన పైప్‌లైన్‌ను సిద్ధం చేయడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు బీసీసీఐ పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది.

## జపాన్‌లో 7.4 తీవ్రతతో భారీ భూకంపం

జపాన్: జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లో రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో భూప్రకంపనలు వచ్చాయి. దీనితో అధికారులు తీర ప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తీర ప్రాంతంలో మూడు మీటర్ల మేర అలలు ఎగిసిపడవచ్చని జపాన్ మెట్రోలాజికల్ ఏజెన్సీ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4.54 గంటలకు ఉత్తర జపాన్‌లో సన్రికు ప్రాంతంలో భూకంపం సంభవించింది. సముద్రమట్టం నుంచి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు సురక్షిత ప్రాంతాల్లో, ఎత్తైన ప్రదేశాల్లోనే ఉండాలని అధికారులు పౌరులకు సూచించారు. జపాన్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా భూకంపాలు సంభవించే దేశాల్లో ఒకటి. సాధారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1,500 వరకు భూకంపాలు సంభవిస్తాయి.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా సైనస్ సర్జరీ

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం నాడు శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ముక్కుకు సంబంధించిన 'ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ'ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. అయితే, వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్‌ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు. గత కొన్నేళ్లుగా పవన్ సైనస్, ఆస్తమా, నడుం నొప్పితో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. రాజకీయాల్లోకి వచ్చాక పని ఒత్తిడి, దీక్షల కారణంగా ఆయన ఆరోగ్యంపై సరైన శ్రద్ధ పెట్టడం లేదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2018, 2024 సంవత్సరాల్లో తిరుమలకు నడకమార్గంలో వెళ్లినప్పుడు కూడా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు సర్జరీ జరిగిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని పార్టీ శ్రేణులు, అభిమానులు కోరుకుంటున్నారు.

## ఎమ్మెల్సీల ఫైల్‌పై ఉత్కంఠ.. గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారం మరోసారి వేడెక్కింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌ల పేర్లను వెంటనే ఆమోదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరారు. మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆయన లోక్‌భవన్‌లో గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ నియామకంపై ప్రభుత్వం ఇంత పట్టుదలగా ఉండటానికి ప్రధాన కారణం అజారుద్దీన్ మంత్రి పదవి. గత ఏడాది అక్టోబర్ 31న మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 30 లోపు చట్టసభ సభ్యుడు కావాల్సి ఉంది. గడువుకు కేవలం 10 రోజులే సమయం ఉండటంతో ఈ అంశం అత్యంత కీలకంగా మారింది. మంత్రివర్గం ఆమోదించి పంపిన ఈ ఫైల్ కొన్ని న్యాయపరమైన కారణాలతో గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ జనరల్ కూడా గవర్నర్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. అయితే, సోమవారం (ఏప్రిల్ 22) ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. దీంతో కోర్టు తీర్పు వచ్చేవరకు గవర్నర్ వేచి చూస్తారా, లేక ముందే నిర్ణయం తీసుకుంటారా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ గడువులోగా ఆమోదం లభించకపోతే, అజారుద్దీన్‌తో రాజీనామా చేయించి తిరిగి ప్రమాణ స్వీకారం చేయించే ప్రత్యామ్నాయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ భేటీలో రాజకీయ అంశాలతో పాటు, విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాల గురించి కూడా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని సీఎం గవర్నర్‌కు పరిచయం చేశారు.

## మరో 100 జన్మలెత్తినా అమరావతి పూర్తి కాదు అంబటి రాంబాబు

అమరావతి: రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడుస్తున్నా ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత రాజధాని లేకపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. రాజధాని నిర్మాణం పేరుతో కేవలం అవినీతి, కమీషన్ల కోసమే అమరావతిని వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం నిధులిచ్చినా శాశ్వత భవనాలు కట్టకుండా, తాత్కాలిక కట్టడాలతో కాలక్షేపం చేశారని మండిపడ్డారు. "అమరావతి అనేది ఎప్పటికీ పూర్తికాని ఒక అంతులేని కథ. ఈ జన్మలోనే కాదు, మరో 100 జన్మలెత్తినా అది పూర్తి కాదు" అంటూ అంబటి ఎద్దేవా చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 'మూడు రాజధానుల' ద్వారా అభివృద్ధిని వికేంద్రీకరించాలని చూస్తే, చంద్రబాబు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని అడ్డుకున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం అమరావతి అంశాన్ని నాన్చుతున్నారని దుయ్యబట్టారు.

## రెండు అఫిడవిట్‌లలో రూ.100 కోట్లకు పైగా తేడా!

తమిళనాడు: 2026 తమిళనాడు శాసనసభ ఎన్నికల కోసం తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రకటించిన ఆస్తులలో అవకతవకలు ఉన్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన మద్రాస్ హైకోర్టు ఆయనకు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఏ. ధర్మాధికారి, జస్టిస్ జి. అరుల్ మురుగన్‌లతో కూడిన ధర్మాసనం, విజయ్‌కు, ఆదాయపు పన్ను డైరెక్టర్ జనరల్, భారత ఎన్నికల సంఘం, పెరంబూర్ మరియు తిరుచిరాపల్లి (తూర్పు) నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసింది. విజయ్ తిరుచ్చి, పెరంబూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. విజయ్ రెండు నియోజకవర్గాల్లో సమర్పించిన అఫిడవిట్‌లలో తేడాలు ఉన్నాయంటూ చెన్నైకి చెందిన విఘ్నేష్ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పెరంబూర్‌లో సమర్పించిన అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను రూ.115 కోట్లుగా, తిరుచ్చిలో సమర్పించిన అఫిడవిట్‌లో రూ.220 కోట్లుగా పేర్కొన్నారని పేర్కొన్నారు. ఇంత తేడా ఎందుకు చూపించవలసి వచ్చిందో వివరించేలా ఎలాంటి అనుబంధ పత్రాన్ని విజయ్ ఇవ్వలేదని తెలిపారు.

## డీఎంకే నిర్ణయంతో దక్షిణాదికి తీరని నష్టం

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఈ బిల్లులను తీసుకొస్తే, కేవలం సంకుచిత రాజకీయాల కోసం డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు వాటిని అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్, డీఎంకే పార్టీలు మహిళలకు తీరని ద్రోహం చేశాయి. ఈ బిల్లును ఎందుకు వ్యతిరేకించాల్సి వచ్చిందో డీఎంకే ప్రజలకు సమాధానం చెప్పాలి. ఈ నిర్ణయంతో ఇండియా కూటమి ఓడించింది ఎన్డీఏను కాదు, దేశంలోని మహిళలను. దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల ఆకాంక్షలను ఈ పార్టీలు ఎందుకు గుర్తించడం లేదు?" అని ప్రశ్నించారు. మహిళల కోసం తాను చాలా కాలంగా పోరాడుతున్నానని, 2029 ఎన్నికల నాటికే ఈ రిజర్వేషన్లు అమలు కావాలని ప్రధాని మోదీ భావించారని గుర్తు చేశారు.

డీ-లిమిటేషన్ బిల్లు ప్రాముఖ్యతను వివరిస్తూ.. "కేంద్రం ప్రతిపాదించిన ఈ బిల్లు వల్ల తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు గణనీయంగా పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మెరుగయ్యేదని ఆయన వివరించారు. 50 శాతం సీట్లు పెరుగుతాయని స్పష్టంగా చెబుతుంటే డీఎంకే ఎందుకు అడ్డుకుంది? దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగాలని డీఎంకే కోరుకుంటోందా? డీఎంకే తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మహిళలు, దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి" అని చంద్రబాబు అన్నారు. 2027 సెన్సస్ ప్రకారం డీ-లిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రభుత్వ పాలనపై కూడా ఆయన విమర్శలు చేశారు. ఒకప్పుడు ప్రగతిశీల రాష్ట్రంగా ఉన్న తమిళనాడు, ఇప్పుడు ఆర్థికంగా వెనుకబడిందని, రాష్ట్రంలో అనేక కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. తాను సీఎంగా ఉన్నప్పుడు తమిళనాడుకు తాగునీరు అందించేందుకు తెలుగు గంగ ప్రాజెక్టును చేపట్టామని గుర్తుచేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే దేశవ్యాప్తంగా నీటి కొరత తీరుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనంతో, పారదర్శక విధానాలతో పనిచేయాలని ఆయన హితవు పలికారు.

## ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా పలు ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారతదేశానికి వచ్చారు. ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అయ్యే దిశగా ప్రధాని మోదీ, లీ జే మ్యూంగ్ సమక్షంలో పలు అవగాహన ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, చిప్స్ నుంచి షిప్స్ వరకు, టాలెంట్ నుంచి సాంకేతిక వరకు, ఎంటర్‌టైన్మెంట్ నుంచి ఎనర్జీ వరకు ప్రతి రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. వాణిజ్య ఒప్పందాల విలువ 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు.

## చెన్నై సూపర్ 6... 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

మొదటి పేజి తరువాయి

పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

## డీఎంకే పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారు

అమరావతి: మహిళా రిజర్వేషన్ బిల్లు, డిలిమిటేషన్ బిల్లును అడ్డుకుని డీఎంకే సహా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. వారి తప్పుడు నిర్ణయం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో ఎన్డీఏ అభ్యర్థుల తరఫున అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన, స్థానిక వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులతో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంకే, దాని మిత్రపక్షాల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం తీసుకువస్తే.. డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ వంటి పార్టీలు దానిని వ్యతిరేకించాయని చంద్రబాబు మండిపడ్డారు. అదేవిధంగా, కేంద్రం ప్రతిపాదించిన డిలిమిటేషన్ బిల్లుతో దక్షిణ భారతదేశానికి సీట్లు పెరగవని అపోహ సృష్టించారని, వాస్తవానికి ఈ బిల్లుతో కనీసం 50 శాతం మేర సీట్లు పెరిగి దక్షిణాదికి మేలు జరిగేదని వివరించారు. "గడచిన 30 ఏళ్లుగా మహిళలు తమకు 33 శాతం రిజర్వేషన్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. గతంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ బిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ అడ్డుకుంది. ఇప్పుడు మోదీ ప్రభుత్వం తెస్తే ఇండి కూటమి పార్టీలు అడ్డుకున్నాయి. మహిళలకు అదనంగా సీట్లు పెంచే ప్రయత్నాన్ని వ్యతిరేకించడం ద్వారా మహిళా సాధికారతను నిలిపేశారు. దీనిపై ఆ పార్టీలు మహిళలకు సమాధానం చెప్పాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

డీఎంకే పాలనలో తమిళనాడు విధ్వంసం

గతంలో తమిళనాడు బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేదని, కానీ డీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని చంద్రబాబు విమర్శించారు. "గడచిన ఐదేళ్లుగా చెన్నై అభివృద్ధి ఆగిపోయింది. తమిళనాడుకు అప్పులు పెరిగాయి, యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు, నేరాల రేటు పెరిగిపోయింది. డీఎంకే పాలనలో తమిళ ప్రజల మధ్య విభేధాలు, విద్వేషాలను రగిల్చారు. కేంద్రం లక్షల కోట్ల రూపాయలు అందిస్తున్నా, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో డీఎంకే విఫలమైంది" అని ఆరోపించారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే అభివృద్ధి పరుగులు పెడుతోందని చంద్రబాబు ఉదహరించారు. "మేం ఐదేళ్లు అధికారంలో లేనప్పుడు రాష్ట్రాన్ని ఓ పార్టీ విధ్వంసం చేసింది. 2024లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక, కేవలం 22 నెలల్లోనే అభివృద్ధిని పట్టాలెక్కించాం. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్, క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ వంటివి కేంద్ర ప్రభుత్వ చేయూతతోనే సాధించగలుగుతున్నాం. సంస్కరణలతో ముందుకు వెళ్తేనే భవిష్యత్తు ఉంటుంది" అని స్పష్టం చేశారు.

తెలుగు గంగ నుంచి గోదావరి-కావేరి దాకా

తమిళనాడుతో తెలుగు వారికి ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీరిచ్చామని, ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీళ్లను తమిళనాడుకు ఇవ్వవచ్చని భరోసా ఇచ్చారు. "గంగ-కావేరి నదుల అనుసంధానం జరగాలి. ప్రధాని మోదీ ఆ దిశగా కృషి చేస్తున్నారు. గోదావరి-కావేరి నదులు అనుసంధానమైతే తమిళనాడు నీటి కష్టాలు తీరుతాయి. దేశానికి నీటి భద్రత వస్తే అదే శ్రీరామరక్ష" అని అన్నారు. ఎన్టీఆర్-ఎంజీఆర్ మధ్య ఉన్న స్నేహాన్ని, తన వివాహం చెన్నైలోనే జరగడాన్ని కూడా చంద్రబాబు ప్రస్తావించారు.

ద్రవిడ సంస్కృతి.. తమిళ సోదరుల స్ఫూర్తి

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలది ద్రవిడ సంస్కృతేనని చంద్రబాబు అన్నారు. అత్యంత ప్రాచీన భాష అయిన తమిళాన్ని, తమ తల్లి భాషను తమిళులు ప్రేమించినంతగా ఎవరూ ప్రేమించలేరని కొనియాడారు. "క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే మనస్తత్వమే తమిళ సోదరుల విజయ రహస్యం. సుబ్రమణ్య భారతి, కణ్ణగి, తిరువళ్లువర్ లాంటి ఎందరో మహానుభావులు ఈ గడ్డ నుంచే వచ్చారు. మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటానికే కుప్పంలో ద్రవిడ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. జయలలిత స్థాపించిన ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిని గెలిపించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తమిళనాడు బీజేపీ చీఫ్ నయనార్ నాగేంద్రన్, కోయంబత్తూరు నార్త్ అభ్యర్థి వానతి శ్రీనివాసన్, సౌత్ అభ్యర్థి అమ్మన్ కే. అర్జున్ సహా పలువురు ఎన్డీఏ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మోదీ ఝాల్‌మురీ.. .. ఝార్ఖండ్ సీఎం హెలికాప్టర్‌కు ల్యాండింగ్ బంద్!

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో ఓ చిన్నపాటి స్నాక్ బ్రేక్ పెద్ద రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రధాని నరేంద్ర మోదీ రోడ్డు పక్కన 'ఝాల్‌మురీ' తినడం కోసం తన పర్యటనను పొడిగించారని, ఆ కారణంగానే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ హెలికాప్టర్‌కు ల్యాండింగ్ అనుమతి నిరాకరించారని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) తీవ్రంగా ఆరోపించింది. ఆదివారం ఝార్గ్రామ్‌లో ఓ బహిరంగ సభ ముగించుకున్న ప్రధాని మోదీ తన కాన్వాయ్‌ను ఆపి మరీ రోడ్డు పక్కన ఉన్న బండి వద్ద ఝాల్‌మురీ (మురమురాల మిశ్రమం) రుచి చూశారు. ఓ సాధారణ వ్యక్తిలా వ్యాపారితో ముచ్చటిస్తూ "ఉల్లిపాయలు వేస్తారా?" అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన జేబులో నుంచి డబ్బులు తీసి చెల్లించడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అయితే, ఈ ఘటనపై టీఎంసీ తీవ్రస్థాయిలో మండిపడింది. కేవలం ఫోటోషూట్ల కోసమే ప్రధాని తన పర్యటనను అనవసరంగా పొడిగించారని, దానివల్లే ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆయన భార్య ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ల్యాండింగ్ క్లియరెన్స్ లభించలేదని ఆరోపించింది. "ఆదివాసీ నాయకులను గంటల తరబడి వేచి చూసేలా చేసి, చివరికి వారిని రాంచీకి తిప్పి పంపారు. ఇది ముమ్మాటికీ ఆదివాసీ వ్యతిరేక చర్య" అని టీఎంసీ తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ వివాదం కొనసాగుతుండగానే, ప్రధాని మోదీ టీఎంసీపై తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. మేదినీపూర్‌లో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ... "గత 15 ఏళ్లలో తృణమూల్ ప్రభుత్వం లూటీ చేయడంలో పీహెచ్‌డీ చేసింది. మమతా బెనర్జీ సర్కార్ కేవలం చొరబాటుదారుల ప్రయోజనాల కోసమే పనిచేస్తోంది" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రైతులు, యువతను విస్మరించి అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.

## ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా రాజీనామా చేస్తా

, ఖమ్మం: "ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి-నల్లమల సాగర్ ప్రాజెక్టుకు నదీ జలాలను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే.. అక్కడికి నీళ్లు వెళ్లాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్‌రెడ్డి సమ్మక్క సాగర్‌కు అనుమతులు తీసుకురావడం లేదు. మేడిగడ్డ, సీతారామ ప్రాజెక్టులను పక్కనబెట్టారు"అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి నీళ్లను ఏపీకి మళ్లించే కుట్రలో భాగంగానే ఇటీవల కేంద్రమంత్రి ఇంటికి అల్పాహారానికి వెళ్లారని, తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్రాకు కొమ్ముకాస్తున్నారన్నారు. నిజాయతీ ఉంటే పెండింగ్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత జిల్లాలోనే మక్కలు, వడ్లు కొనే దిక్కు లేదని, జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఏం లాభమని ప్రశ్నించారు.

రుణమాఫీ మొత్తం చేశామని అసెంబ్లీలో మంత్రి తుమ్మల చెప్పారని, ఆయన నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో ఏ ఊరికైనా వస్తానని.. లేకుంటే సిద్దిపేటకు రావాలని, ఎక్కడ వందశాతం రుణమాఫీ అయినా తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లేని పక్షంలో ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కమీషన్లపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదన్నారు. ముగ్గురు మంత్రులు ఒకే వేదికపై కూర్చొని అభివృద్ధి, రైతు సమస్యలపై చర్చించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కువగా మొక్కజొన్న సాగయ్యే ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలోనే మక్కలు కొనడం లేదన్నారు. ఓ మంత్రి అనుచరులు భద్రాచలంలో గిరిజనుల నోళ్లుకొట్టి ఇసుక మాఫియా చేస్తూ రూ.వంద కోట్ల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని, ఇక్కడ దోచుకొని దిల్లీలో కప్పం కడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎసైన్డ్ భూములు, 50 వేల ఎకరాల ఎస్సీ, ఎస్టీల భూములను కబ్జా పెట్టారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ముదిరాజ్, వైశ్య, యాదవ కార్పొరేషన్లకు నిధులు కేటాయించడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో కరోనా కాలంలోనూ రైతుబంధు ఇచ్చారని, కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి రూ.20 వేల కోట్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. వెలుగుమట్లలో 800 పేదల ఇళ్లు కూల్చి 300 మందికి పట్టాలిచ్చారని, వారిలో సగం మంది కాంగ్రెస్ కార్యకర్తలే ఉన్నారన్నారు. కేసీఆర్ జర్నలిస్టులకు రూ.100 కోట్లతో సంక్షేమ నిధి కేటాయించి..ప్రెస్ అకాడమీ భవనం కడితే, కాంగ్రెస్ కనీసం అక్రిడిటేషన్ కార్డు ఇవ్వడంలేదన్నారు.

## ఇరాన్ దెబ్బకు అమెరికా ఆయుధాలు తుస్!

ఢిల్లీ: గల్ఫ్ దేశాలకు రక్షణగా నిలుస్తాయని భావించిన అమెరికా అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలు ఇరాన్ దాడుల ముందు ఘోరంగా విఫలమయ్యాయి. సుమారు 12 లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సమకూర్చుకున్న ఈ రక్షణ కవచం, ఇరాన్ క్షిపణుల వర్షం ముందు నిలవలేకపోయింది. ఈ వైఫల్యం గల్ఫ్ దేశాల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ తయారుచేసిన థాడ్ (౧నాూాణ), పేట్రియాట్ ప్యాక్-3 వంటి శక్తివంతమైన వ్యవస్థలు ఇరాన్ దాడిని నిలువరించలేకపోయాయి. సౌదీ అరేబియా, జోర్డాన్, యూఏఈలోని కీలక ఎయిర్‌బేస్‌లలో ఉన్న థాడ్ రాడార్లు ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. రక్షణ వ్యవస్థకు 'కళ్లు'గా భావించే ఈ రాడార్లు దెబ్బతినడంతో మొత్తం వ్యవస్థ కుప్పకూలింది. ఒకేసారి 400కి పైగా బాలిస్టిక్ క్షిపణులు, 1,000కి పైగా డ్రోన్లతో ఇరాన్ భారీ స్థాయిలో దాడికి పాల్పడింది. ఇంత పెద్ద సంఖ్యలో వస్తున్న క్షిపణులను అడ్డుకోవడం అమెరికా వ్యవస్థల వల్ల కాలేదు. ఇరాన్ ప్రయోగించిన ఒక్కో డ్రోన్ ఖరీదు కేవలం 20 వేల డాలర్లు కాగా, దానిని కూల్చేందుకు వాడే అమెరికా క్షిపణి విలువ మిలియన్ల డాలర్లలో ఉంటుంది. ఈ వ్యూహాత్మక వ్యత్యాసం కూడా అమెరికా రక్షణ వ్యవస్థలోని లోపాలను బయటపెట్టింది. దీంతో, అమెరికా ఆయుధాలపై పూర్తి నమ్మకంతో ఉన్న సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి గల్ఫ్ దేశాలు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. భారీగా ఖర్చు చేసినా కీలక సమయంలో ఆయుధాలు పనిచేయకపోవడంతో, అమెరికా ఆయుధాల విశ్వసనీయతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## దక్షిణాదిపై జనసేన ఫోకస్.. కేరళలో పార్టీ విస్తరణకు తొలి అడుగు

అమరావతి: ఏపీలో అధికారంలో భాగస్వామి అయిన జనసేన పార్టీ, ఇప్పుడు రాష్ట్ర సరిహద్దులు దాటి విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలపై దృష్టి సారించింది. తొలి అడుగుగా కేరళలో పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన నాయకత్వం నడుం బిగించింది. పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ కేరళ రాజధాని తిరువనంతపురంలో పర్యటించారు. స్థానిక నేతల అభ్యర్థన మేరకు తిరువనంతపురంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశం అనంతరం నాగబాబు, తాళ్లూరి రామ్ సమక్షంలో కేరళకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుంచి సుమారు 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. కాంగ్రెస్, రాష్ట్రీయ లోక్ దళ్, ఆల్ ఇండియా ముస్లిం లీగ్, నేషనల్ లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా వంటి పార్టీల నుంచి వచ్చిన వారికి కండువాలు కప్పి నాగబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ.. దశాబ్దకాలం పాటు ప్రజాక్షేత్రంలో పోరాడి ఏపీలో అధికారంలోకి వచ్చామని, ఇక్కడి అభివృద్ధి, పాలన చూసి ఇతర రాష్ట్రాల వారు తమ ప్రాంతాల్లో జనసేనను విస్తరించాలనుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రాంతం, భాష వేరైనా జనసేన సిద్ధాంతాలు ఒక్కటేనని, అయితే స్థానిక అంశాలు, సమస్యలకు అనుగుణంగా పార్టీ విధానాలు ఉంటాయని స్పష్టం చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ భావజాలం భాషలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలను ఆకట్టుకుంటోందని తెలిపారు. దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పార్టీ విస్తరణ కోసం అభ్యర్థనలు వస్తున్నాయని, పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు భవిష్యత్తులో అన్ని రాష్ట్రాల్లో పర్యటించి జనసేనను విస్తరించే ప్రయత్నాలు చేస్తామని వివరించారు.

## ఈ నెల 29న టీడీపీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు. రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. "ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 20 (లోకల్ గైడ్) నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ . ఎల్.వి.యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 సంవత్సరాల చిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులుగా పదవులు చేపట్టిన ఘనత చంద్రబాబు నాయుడు ది. ఆయన ఎం .ఏ ఎకనామిక్స్ చదివి ఆర్థిక విధానం తెలిసిన వ్యక్తిగా పరిపాలన రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర వహించారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో నిరంతరం కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేసి యువతరానికి ఉద్యోగ అవకాశాలు కల్పించి యూవతకు మార్గదర్శకులుగా నిలిచారు. దేశంలో కూడా ప్రధాన మంత్రులను, రాష్ట్ర పతి అభ్యర్థులను నిర్ణయించే ప్రక్రియలో కీలక పాత్ర పోషించారు. అలాంటి నాయకుడి జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈరోజుకు నిరంతరం 20 గంటలు శ్రమించే ఒక మహా నాయకుడిని ఆదర్శంగా తీసుకొని ఆయన హయాంలో ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఆయన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడానికి మేము ఎంతో కృషి చేస్తామని అన్నారు. తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేటట్లు యూవతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోళ్ళ ఇస్తారి, ఎం. కె. ఐ. సిద్దిక్, గంగాధర్ స్వరాజ్, ఆరేళ్ల కొండలు, కొండేటి దయాకర్, కంచనపల్లి క్రాంతి కుమార్, చిందాల సంపత్, ఐతరాజు జానయ్య, భూతం వెంకటయ్య, మహేశ్వరం అరవింద్, అండెం తిరుపతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి సెంటర్ ను సందర్శించిన కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 20. (లోకల్ గైడ్) మాడుగుల పల్లి మండల కేంద్రంలో కాంటాలు కాక ఐకెపి సెంటర్ లోనే ఉన్న వరి ధాన్యం కుప్పలను సందర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేసి కాంటాల ద్వారా ధాన్యాన్ని వెంటనే కొనాలని అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఐకెపి సెంటర్లో ఉన్న పలు రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇటిక్యాల జాన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి యువమోర్చా సాగర అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు భూపాల రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దారమళ్ళ నాగరాజు శేఖర్ రెడ్డి బొల్లం పెద్దిరాజు మల్లా రెడ్డి సుజాత రమణమ్మ ఆవుల వెంకన్న ఎరపుల మధు తదితరులు పాల్గొన్నారు

## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి ....

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు

తుమ్మల నాగేశ్వర రావు

ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



ఖమ్మం, ఏప్రిల్ 20:లోకల్ గైడ్ :నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతి తెలుగు దినపత్రిక
## రంగారెడ్డి జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు

20, 2026

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :లోకల్ గైడ్ : రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సమాచార మరియు ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు.ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక కమిషనర్‌కు అధికారాలు కల్పించింది. ఆ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించి, రెండేళ్ల కాలానికి జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ఏర్పాటు ఆమోదం పొందింది.ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు.కమిటీ సభ్యులుగా మన తెలంగాణ బ్యూరో ఇన్‌చార్జి కె. శ్రీకాంత్ రెడ్డి, స్వచ్ఛాల్ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఉప్పరి శేఖర్, స్వతంత్ర జర్నలిస్ట్ సయ్యద్ ఇక్రాముల్లా హుస్సైనీ, ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ అన్నవరపు శేఖర్ బాబు, సియాసత్ రిపోర్టర్ మొహమ్మద్ సిరాజ్, దిశ డైలీ బ్యూరో చీఫ్ గంజి ప్రదీప్ కుమార్, లోకల్ గైడ్ ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.ఎలక్ట్రానిక్ మీడియా నుంచి టీవీ5 రిపోర్టర్ ఎం. శ్రీనివాస్, నమస్తే తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ యు. శివకుమార్, టీవీ9 వీడియో జర్నలిస్ట్ రొయ్యల రాజు సభ్యులుగా నియమితులయ్యారు.కాగా, టీజీఎస్‌ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధులు, ఐఅండ్‌పీఆర్ శాఖ అధికారులను కూడా కమిటీలో చేర్చారు. జిల్లా ప్రజాసంబంధాల అధికారి (డీపీఆర్ఓ) సభ్య–కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు.జిల్లాలో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షించనుంది. అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# ప్రజల సహకారంతోనే స్వచ్ఛ నల్గొండ - హరిత నల్గొండ సాధ్యం

పారిశుధ్య పనులపై నల్లగొండ నగర మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (లోకల్‌గైడ్).రాష్ట్ర రోడ్లు ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకాలు మేరకు, నల్గొండ నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సోమవారం 12వ, 27వ, 28వ డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ జవాన్ కె. పరశురామ్ లతో కలిసి డివిజన్లలో జరుగుతున్న రోడ్ల స్వీపింగ్, డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు.పరిశీలనలో భాగంగా కమిషనర్ సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్, చెత్తను వెంటనే తొలగించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రతిరోజూ స్వీపింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అలాగే కమర్షియల్ ఏరియాల్లో ప్రతిరోజూ విధిగా చెత్త సేకరణ జరగాలని సూచించారు.డోర్ టు డోర్ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించి, ప్రతి ఇంటి నుండి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు వేర్వేరుగా సేకరించాలన్నారు. గృహస్థులు తడి–పొడి వ్యర్థాలను వేరు చేసి ఇవ్వడం ద్వారా వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి జీరో ల్యాండ్ ఫీలింగ్ లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రతి ఇంటి వారు తమ గృహ వ్యర్థాలను వీధుల్లో, ఖాళీ స్థలాల్లో లేదా డ్రైన్లలో వేయకుండా, తప్పనిసరిగా మున్సిపల్ శానిటేషన్ వాహనాలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. “ఇంటి చెత్తను శానిటేషన్ వాహనాలకే ఇవ్వండి -- నల్గొండను పరిశుభ్రంగా ఉంచండి” అని పౌరులకు పిలుపునిచ్చారు.అలాగే శానిటరీ సూపర్వైజర్లు ప్రతిరోజూ ఫీల్డ్ మానిటరింగ్ నిర్వహించి పారిశుధ్య కార్యకలాపాలను పర్యవేక్షించాలని, ప్రజల నుండి వచ్చే పారిశుధ్య ఫిర్యాదులు, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. దోమల నివారణ, ఫాగింగ్, యాంటీ లార్వా చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఒక్కటే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచలేదని, ప్రజల సహకారం లేకుండా “స్వచ్ఛ నల్గొండ -- హరిత నల్గొండ” లక్ష్యం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే నల్గొండను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.నల్గొండ ప్రజలు మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించి, ఇంటి చెత్తను వాహనాలకు మాత్రమే అందించడం, చెత్త వేరు చేయడం, డ్రైన్లలో వ్యర్థాలు వేయకపోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ కోరారు.ప్రజల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ నల్గొండ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.“స్వచ్ఛత ఒక ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదు -- అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత” అని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ జవాన్ శ్రీ కె. పరశురామ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.నగర పరిశుభ్రత, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ దిశగా పారిశుధ్య కార్యక్రమాలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయబడతాయని తెలిపారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి. హాజరైన కలెక్టర్ చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఏప్రిల్ 20.(లోకల్ గైడ్)అక్షయ తృతీయ రోజున స్థానిక నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారికంగా ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వర 893 జయంతి ఉత్సవములు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్ర శేకర్ ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించారు. నల్లగొండ ఆర్.డి.ఓ వై . అశోక్ రెడ్డి, బిసి సంక్షేమ అధికారి సంజీవ, ఏఓ మోతిలాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా వీర శైవ లింగాయత్ లింగ లింగ బలిజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు సమాజంలోని కుల, మత, వర్ణ, వర్గ, లింగ బేధాలు రూపు మాపడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు అని గుర్తు చేశారు. అప్పటిలోనే అనుభవ మండపం పేరుతో అన్ని వర్గాల ప్రజలతో ప్రతినిధుల సభ ఏర్పాటు చేసి, వారి సమస్యలు పరిష్కారం కావడానికి కృషి చేసిన కారణజన్ముడన్నారు ఇప్పుడు నడుస్తున్న పార్లమెంట్ కు దిక్సూచిగా ఆనాటి అనుభవ మండపం నిలుస్తుంది, కయకమే కైలాసం, దేహమే దేవాలయం అన్న గొప్ప సంగ సంస్కర్త గా కొనియాడారు. అనంతరం వీర శైవ లింగాయత్ లింగ లింగ బలిజ సంఘం నల్గొండ జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక బసవేశ్వర భవనము నందు మహాత్మా బసవేశ్వర 893 వ జయంతి ఉత్సవాలు సందర్భముగా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వీర శైవ లింగాయత్ లింగ లింగ బలిజ బాదు మిత్రులు అధిక సంక్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యుల గౌరవ అధ్యక్షులుఇమ్మడి పరమేశ్ .అధ్యక్షులుపొగాకు నాగరాజు .ప్రధాన కార్యదర్శి ధర్మిసెట్టి కోటి .కోశాధికారికర్నే వర ప్రసాద్ .సభ్యులు ఉప్పు శేకర్ ,. పత్తి వినయ్.వెంబడి లింగప్ప .మిరప మల్లయ్య కోయిలకొండ అరుణ గుడ్డం అంజయ్య ఇతర లింగాయత్ బందువులు పాల్గొనడము జరిగినది.

## వ్యవసాయశాఖ మంత్రిం శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి పంపిణీ కార్యక్రమ:



:లోకల్ గైడ్ :నగరంలోని 48, 47, 35, 33, 30, 32 డివిజన్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే చేరుకొని చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యర్రం బాలగంగాధర్ తిలక్, ఖమ్మం నియోజకవర్గం ‘ఏ’ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, త్రీ టౌన్ కోఆర్డినేటర్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.48వ డివిజన్‌లో బొర్జర్ల సత్యనారాయణ, ఆళ్లే సాయికిరణ్, సింగం అంజయ్య, 47వ డివిజన్‌లో నాళం సతీష్, జాకీర్, నిమ్మల సురేష్, జానీ, 35వ డివిజన్‌లో బాల్యం శ్రీనివాస్, వెన్నుపండు బొమ్మ శ్రీనివాస్, 33వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి, సాయి శంకర్, పిడుగు ఉపేందర్, 30వ డివిజన్‌లో బొమ్మ ఉదయ్, చెట్టుమంగా భరత్, 32వ డి...

## కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి నూతన ఎస్సైగా పీ. సుబ్బారావు బాధ్యతలు స్వీకారం



తిర్యాణి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పీ. సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.తిర్యాని మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లాల్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత



లోకల్ గెడ్ ప్రతినిధి మహాబాబాద్ జిల్లా ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రతలు పాటించేందుకు రాపిడ్ రెస్పాన్స్ టీమ్ 9441471624 నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు.రాష్ట్రంలో, జిల్లాలో ప్రస్తుత కాలంలో ఉష్ణోగ్రతలు అధికం గా నమోదు అవుతున్న నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, “వడదెబ్బకు” గురయ్యే అవకాశం కలదని మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అనిత అన్నారు.సోమవారం మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారి మాట్లాడుతూ వడ దెబ్బకు గురైనప్పుడు శరీరంలోని లవణాలు నిర్జలీకరణ స్థితి ఏర్పడి నీరసం, తలనొప్పి, వాంతులు, నాలుక ఎండిపోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలని అన్నారు. సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలని ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదని తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, మత్తు పానీయాలు తీసుకోరాదని, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 11 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఓ ఆర్ యెస్ ద్రావణం ను ఒక లీటర్ పరిమాణం గల శుభ్రమైన పాత్రను తీసుకొని ఒక లీటర్ పరిశుభ్రమైన నీటితో ఒక ఓ ఆర్ యెస్ పాకెట్ ను పూర్తిగా కలిపి తయారు చేసే విధానాన్ని సమావేశం లో ప్రత్యక్షం గా చేసి చూపించడం జరిగింది.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం,ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవని అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని అన్నారు.పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని దీని కొరకు జిల్లా ప్రజలు ఎటువంటి వివరాలకైనా 9441471624 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమశీలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ లు కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్, సుపెర్వైజర్ పుష్పలతా, రాజేందర్, అశ్విని, అరుణ,ఆరోగ్య కార్యకర్తలు, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.డి.పి.ఆర్.ఓ.మహాబాబాద్ చే జారీచేయనైనది.

## విశ్వగురు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్



లోకల్ గెడ్ ప్రతినిధి జిల్లా మహబూబాబాద్ మహాబాబాద్,తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ గారి అనుమతితో విశ్వగురు శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి (అక్షయ తృతీయ) సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వర లింగాయత సాంప్రదాయ స్థాపకుడని మరియు సమానత్వం న్యాయం భక్తికి బలమైన ప్రతిపాదకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేగులగూడెం అంగన్వాడీ కేంద్రంలో
# పోషణ పక్వాడ కార్యక్రమం

-సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్ ఏప్రిల్ 20 : కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి అధ్యక్షతన , అంగన్వాడీ సూపర్ వైజర్ పీ. దేవేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది పోషణ్ అభియాన్ లో భాగంగా, 2026 ఏప్రిల్ 9 నుండి 23 వరకు (8వ ఎడిషన్) దేశవ్యాప్తంగా నిర్వహించే 15 రోజుల అవగాహన కార్యక్రమమే "పోషణ పక్వాడ " ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ మోతీ వీరస్వామి మాట్లాడుతూ చిన్నారులు , గర్భిణీలు , బాలింతలలో పోషకాహార లోపాన్ని తగ్గించడం , ఆరోగ్యం , పరిశుభ్రతపై అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశ్యం . అలాగే ఏడాది 6 ఏళ్లలోపు పిల్లల మెదడు డెవలప్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించడం , పోషణ పక్వాడ కార్యక్రమం లో పౌష్టికాహారం , ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు , పరిశుభ్రత వంటి విషయాల్లో అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నాడు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన ర్యాలీలు , చిరుధాన్యాలపై ప్రదర్శనలు , ఆరోగ్య పరీక్షలు జరపాలి అనీ కోరినాడు .ఈ కార్యక్రమం పోషకాహార లోపంపై ప్రజల్లో చైతన్యం తెచ్చి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి మంచిగా దోహదపడుతుంది అనీ సిబ్బంది కీ పిల్లల తల్లులకు సర్పంచ్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, కార్యదర్శి ఇసం రవి కుమార్, అంగన్వాడీ టీచర్స్ వీ. సీత, ఈ. ఈశ్వరి,ఇ. పాపమ్మ,పీ. కుమారి, ఎస్. నాగమణి, ఆశవర్కర్స్ కే. రాంబాయి, నగరత్నం, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మిర్చి మార్కెట్ లో ఉన్నా హమాలీలతో కలిసి తెలుగు యువత నల్లమల రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.



ఖమ్మం :లోకల్ గైడ్ : తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు 76 వ జన్మదిన వేడుకలు ఖమ్మం మిర్చి మార్కెట్ లో ఉన్న హమాలీల సమక్షంలో ఘనంగా జరిగినాయి..... తెలుగు యువత నల్లమల రంజిత్ హామీలలతో కేక్ కటింగ్ చేసిన అనంతరం , మిర్చి మార్కెట్లో ఉన్న 300 మెంబర్స్ హమాలీలకి అన్నా క్యాంటీన్ ఖమ్మం తరపున అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది....ఈ కార్యక్రమం లో మార్కెట్ తరుపున ఆంజనేయులు గారు,నరేష్,నవీన్,అశోక్,రవి,సతీష్,అజయ్ తదితరులు మరియు హమాలీలు పాలుగోన్నారు...

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక.



జడ్చర్ల ఎప్రిల్ 20 లోకల్ గైడ్.జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కుత్నేపల్లి గ్రామపంచాయతీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్ పార్టీ కుత్నేపల్లి గ్రామ అధ్యక్షులు,మరియు వార్డు నెంబర్ దేవావత్ రమేష్ నాయక్, రాఘవపల్లి సుధాకర్, రవి,రాఘవపల్లీ శ్రీను, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, కుత్నేపల్లి బోడగుట్ట గ్రామపంచాయతీకి ఎల్లవేళలా సహకరిస్తారని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోండ్లపల్లి ఉపసర్పంచ్ శివకుమార్, సీనియర్ నాయకులు ( యాదగిరి) గిరి గౌడ్, ఆవుల మంద వెంకటేష్,మాజీ డిప్యూటీ సర్పంచ్ రాజు నాయక్,రాఘవాపూర్ గ్రామ అధ్యక్షులు మల్కాపురం మహేందర్ గౌడ్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ చంద్రబాబు నాయుడు
# 76వ జన్మదిన వేడుకలు

-శేరిలింగంపల్లి టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్, ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు బైక్ ర్యాలీ

-జన్మదిన వేడుకలలో పాల్గొన్న నాయకుల అందరికీ ధన్యవాదాలు

-టిడిపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్ట వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని టిడిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో కట్టా వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి, టిడిపి శ్రేణుల ఆనందోత్సాహాల మధ్య నాయకుడి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. అదే సందర్భంలో మియాపూర్ నీలిమ హిల్స్ అపార్ట్మెంట్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన దాసరి అమర్ చంద్‌ను సాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించి అభినందనలు తెలిపారు. చందానగర్ టిడిపి కార్యాలయం నుంచి సుమారు 50 బైకులతో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ట్రస్ట్ భవన్‌లో జరిగిన జన్మదిన వేడుకలలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు విశేష సంఖ్యలో పాల ్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



ఈ కార్యక్రమంలో సుభాషిణి, బి.కిషోర్ యాదవ్, పోలిన సుబ్బారావు, సోమ మధుమోహన్, దాసరి అమర్ చంద్, విజయ్ కృష్ణ, శ్రవణ్ కుమార్, కోటేశ్వరరావు, రాజు, నరసింహ, సతీష్ నాయుడు, మౌలా భాషా, రమణ, రాజేష్, శ్రీహరి యాదవ్, శివ గౌడ్, కొండలరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానికి పేరుపేరునా మనఃసుమాంజలులు తెలియజేస్తున్నామని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ కట్టా వెంకటేష్ గౌడ్ తెలిపారు.

# కారేపల్లి మండల ఎం ఈ ఓ కార్యాలయ భవనం నాసిరకంగా మరమ్మతులు

ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఏప్రిల్ 20 : ఖమ్మం జిల్లా సింగరేణి(కారేపల్లి) మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కార్యాలయ భవన మరమ్మతులు నాసిరకం పనులకు నిదర్శనంగా నిలుస్తుంది. పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల ప్రజా పరిషత్ సాధారణ నిధులు రూ.4.50 లక్షలతో ఆరు నెలల కిందట ఎంఈఓ కార్యాలయ మరమ్మతు పనులు జరిగాయి. చేపట్టిన పనులన్నీ కూడా పూర్తిగా నాసిరకంగా ఉండడంతో పనులు ఎంత పట్టిష్టంగా జరిగాయో ఆరు నెలల్లోనే అర్థమయిపోయింది. మరుగుదొడ్డి నిర్మించక పోవడంతో పాటు కిటికీలు కూడా సక్రమంగా బిగించలేదని కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టితే అందుకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేసి ప్రజాధనాన్ని కొల్లగొట్టడానికి వారు కూడా చేయూత అందించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించిన తర్వాత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు పనుల నాణ్యతను పరిశీలించి పనులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించి బిల్లులు చెల్లించాలి. పనులు జరుగుతున్నచోట అధికారులు ఎవ్వరు కూడా కనిపించక పోవడంతో కాంట్రాక్టర్ ఇస్తానుసారంగా నాసిరకం పనులు చేస్తున్నారని విమర్శలు వీనిపిస్తున్నాయి. కాంట్రాక్టర్ ఇచ్చే మమ్ములకు అలవాటు పడ్డ అధికారులు వారు ఏ విధంగా పనులు కొనసాగించినప్పటికి సై అంటూ చెప్పడం తో కళ్ళముందే భవనాలు నాశనం అవుతున్నాయి... పాటించుకొనే వారే కరువైయ్యారు అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.చేపట్టావాల్సిన పనులన్నీ పూర్తి చెయ్యలేదు :- ఎం ఈ ఓ జయరాజు కాంట్రాక్టర్ చేపట్టావాల్సిన భవన నిర్మాణం మరమ్మతు పనులన్నీ పూర్తి చెయ్యలేదని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు విలేకర్లకు వివరణ ఇవ్వడం జరిగింది. తలుపులకు, కిటికీలు బిగించాలని, అన్నీ గదులలో టైల్స్ వెయ్యాలని, కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయుల సౌకర్యార్థం మరుగుదొడ్డి నిర్మించాలాని, నూతనంగా విద్యుత్ వైరింగ్ చెయ్యాలని, ఫ్యాన్లు బిగించాలని కాంట్రాక్టరుకు చూచించడం జరిగింది అన్నారు. కానీ అవేమి చెయ్యకుండానే పనులను పూర్తి చేశాం అనీ చేతులు దులుపుకున్నారు అన్నారు. ఇటీవల కార్యాలయానికి వచ్చిన ఓ ఉపాధ్యాయురాలు కుంగిపోయిన, పగిలిన టైల్స్ తగిలి గాయమై తీవ్ర రక్త స్రవం కావడం జరిగింది అట్టి విషయాన్నీ సంబంధిత శాఖ అధికారుల ద్రుష్టి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు. దీనిపై పంచాయతీ రాజ్ ఏ ఈ రాజశేఖర్ ను వివరణ కోరగా నాసిరకపు పనులను మళ్ళీ చేయిస్తామన్నారు. విద్యాశాఖ కార్యాలయ భవన మరమ్మతుల పనుల్లో కాంట్రాక్టర్ కొన్నింటికి నాణ్యత ప్రమాణాలు పాటించలేదని తమ దృష్టికీ వచ్చిందన్నారు. నాణ్యత లోపించిన ప్రతి పనిని తిరిగి మళ్ళీ కాంట్రాక్టర్ చేత మరల పూర్తి చేపించడం జరుగుతుంది అనీ వెల్లడించారు.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు మనో వికాసం సాధించాలి..

..అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి+ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక....సంక్షేమ వారోత్సవాలు..మండల ప్రత్యేక అధికారి జిల్లా పట్టు పరిశ్రమ ఉద్యానవన అధికారి జినుగు మరియన్ననెల్లికుదురు మండలం జిల్లా మహబూబాబాద్, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ . ఆదేశాల ప్రకారం సోమవారం మండల ప్రేత్యేక అధికారి, జిల్లా పట్టు పరిశ్రమ ఉద్యానవన శాలహా అధికారి జినుగు మరియన్న నెల్లికుదురు మండలంలోని వసతి గృహాలను తనిఖీ చేసి వంట గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలలో టాలెంట్ పరీక్షలు, పేరెంట్, పాధ్యాయుల సమావేశాలు, నైపుణ్యత విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ప్రోగ్రాములు, సమ్మర్ క్యాంప్, బడిబాట ప్రోగ్రామ్స్, విద్యార్థినీ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, అరికట్టే చర్యలు అందరికీ విద్య మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలు, వాటి నివారణ రోడ్డు భద్రత ఎరైవ్ ఎలైవ్ - వినూత్న కార్యక్రమాలు వంటి పలు అంశాలపై వక్తృత్వ పోటీలు, క్విజ్, డ్రాయింగ్, పెయింటింగ్ నిర్వహించాలన్నారు. ఈ అంశాలపై మండల స్థాయిలో సంయుక్త సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అలాగే, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆంగోతు రాందాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి . కుమార్, తాసిల్దార్ చందా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు ఏర్పాటు కై రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



జడ్చర్ల ఎప్రిల్ 20 లోకల్ గైడ్.:జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని గుండేడు నుండి, రాజాపూర్ మండల పరిధిలోని దోండ్లపల్లి వరకు డబుల్ రోడ్డు ఏర్పాటుకై రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. బాలానగర్ మండలం గుండేడు గ్రామం నుండి నేరెళ్లపల్లి మీదుగా డబల్ రోడ్డును మంజూరు చేయాలని కోరుతూ సోమవారం రాజాపూర్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. అంతకుముందు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి కి కూడా ఈ విషయం తెలియజేసి, అనంతరం మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు.

## ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

ఖమ్మం, ఏప్రిల్ 20:లోకల్ గైడ్ :ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 22న (బుధవారం)ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మెల్) ఒక ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ఆర్ డిగ్రీ అర్హత గల వారు, కస్టమర్ సేల్స్ అసోసియేట్ (మేల్,ఫీమేల్) (30) ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి. అర్హత గలవారు, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ (ఫీమేల్) ఒక ఉద్యోగానికి ఎస్.ఎస్.సి./ఇంటర్ అర్హత గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 32 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు స్టోర్ మేనేజర్ సెల్ నెంబర్ 7670901539 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎల్‌బీ నగర్ సెంటర్‌లో పాలమూరు వీరుడు పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటు

ముదిరాజ్ సమాజం అభివృద్ధికి కృషి చేయాలి..నీలం మధు ముదిరాజ్



ఎల్బీనగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ పాలమూరు వీరుడు పండుగ సాయన్న విగ్రహాన్ని ఎల్బీ నగర్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మెదక్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ చిట్కుల్ లోని వారి నివాసంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ సమాజం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలన్నారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగితేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని సూచించారు. పండుగ సాయన్న వంటి మహనీయుల సేవలను గుర్తుచేసుకుంటూ వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ ఎల్‌బీ నగర్ సభ్యులు పాల్గొన్నారు. విగ్రహ కమిటీ, ఎల్‌బీ నగర్, హైదరాబాద్అధ్యక్షులు' గుంటి కురుమూర్తి ముదిరాజ్ 9381115211,గౌరవ అధ్యక్షులు: బోయపల్లి లింగస్వామి గౌడ్ 9491204045, గౌరవ సలహాదారులు: బొంత వెంకట్ ముదిరాజ్ (9885460060), మహిళ అధ్యక్షురాలు: లింగన్న బోయిన సీతామాలక్ష్మి ముదిరాజ్ (9154543735)ఉపాధ్యక్షులు: సందుల కృష్ణయ్య ముదిరాజ్ (8179476223) పూల నాగరాజ్ ముదిరాజ్ (9391911666).

## బిఆర్ఎస్ కార్యకర్త సక్రు మృతి బాధాకరం
# మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



( లోకల్ గైడ్ షాద్ నగర్)కేశంపేట మండలం దేవునిగుడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రాగ్య తండాకు చెందిన పాత్లావత్ సక్రు నాయక్ సోమవారం ఉదయం మరణించడం బాధాకరమని షాద్నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ అన్నారు. ఈ విషయం స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతుడి కుటుంబానికి స్థానిక నాయకులు సంజు నాయక్, రాజేష్, అరిను, రఘు, మల్యా, రెడ్యా, రాజు, రవి తదితరుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.

## ఘనంగా పిఎన్ఆర్ కాలనీలో హిందూ సమ్మేళనం

-పాల్గొన్న..తుమ్మల పాండురంగా రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ డివిజన్ పరిధిలోని పి.ఎన్.ఆర్ కాలనీ పంచ తత్వ పార్క్ క్రీడా ప్రాంగణంలో ఘనంగా హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ కోసం ఇలాంటి సమ్మేళనాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లను ఆశీర్వదించిన బుసయ్య స్వామి



నారాయణపేట ఏప్రిల్ 20(లోకల్ గైడ్ : అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షుడు,సంఘ సేవకుడు కాకర్ల భీమయ్యను నారాయణపేట పట్టణ బసవేశ్వర మందిర వంశ పారంపర్య ధర్మకర్త మఠం బుసయ్య స్వామి జన్మదిన సందర్భంగా ఆశీస్సులుఅందజేశారు .భీమయ్య తన 59 వ జన్మదినం సందర్భంగా బసవేశ్వర ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ధర్మకర్త బుసయ్య స్వామి నీ సన్మానించి ఆశీస్సులు పొందారు.నిరంతరం సమాజ సేవలో కొనసాగాలని ఆశీర్వదించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్.



నారాయణపేట ఏప్రిల్ 20(లోకల్ గైడ్ :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశిం చారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 28 మంది ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజల ఫిర్యాదులను సమ స్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధి కారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి అదనపు కలెక్టర్ రెవె న్యూ శ్రీను వివిధ శాఖల జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవం -- టీటీడీపీ ఇబ్రహీంపట్నం మాతా పితారుల సేవాసదనంలో ఘనంగా వేడుకలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 20( లోకల్ గైడ్ ) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని టీటీడీపీ ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు నిర్వహించగా మున్సిపల్ అధ్యక్షులు గౌరిగే వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, ప్రజలకు సేవ చేయడం ఆయనకు ముఖ్య ధ్యేయమని కొనియాడారు, అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని దేవాలయాల్లో పూజలు నిర్వహించి, మాతా పితరుల సేవాసదనంలో అన్న వితరణ పండ్లు పంపిణీ కేక్ ను కట్ చేసి నాయకుడి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం జరిగింది. .కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జక్క రాంరెడ్డి, చింతకింది చక్రపాణి, మెట్టు దామోదర్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్ అధ్యక్షులు బాల బ్రహ్మచారి, మంచాల అధ్యక్షులు కొంగర వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ వంగల కృష్ణ, భువనగిరి పార్లమెంట్ నాయకులు రామ్నాథ్ గుప్తా, పవడాల ఆనంద్,బొమ్మకంటి అశోక్, మైనార్టీ సెల్ అబ్దుల్లా లతీఫ్, రాందాస్ గౌడ్, వీరాచారి, అంజయ్య, యారా మహేందర్, రాములు, హనుమంతు, శేఖర్ అప్ప, శంకర్, గణేష్, ఇబ్రహీం, సుబ్రహ్మణ్య చారి, బిక్షపతి, రాములు, జాంగిర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిలకమర్రి రాంరెడ్డికి రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యత్వం

-25 ఏళ్ల పత్రికా అనుభవానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వ నియామకం

-చిలకమర్రి రాంరెడ్డికి శుభాకాంక్షలు వెలువ



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా నియమించింది. పత్రికా రంగంలో ఆయన చేసిన విశేష సేవలకు, సుదీర్ఘ అనుభవానికి ఇది గుర్తింపుగా భావిస్తున్నారు.చిలకమర్రి రాంరెడ్డి గత 25 సంవత్సరాలుగా పత్రికా రంగంలో నిష్ణాతుడిగా కొనసాగుతూ, పలు ప్రముఖ దినపత్రికలలో వివిధ బాధ్యతలు నిర్వహించారు. జర్నలిజంపై ఆయనకు ఉన్న పట్టు, ప్రజల సమస్యలపై చూపిన చురుకుదనం, వార్తల సమగ్రతకు ఇచ్చిన ప్రాధాన్యం ఆయనను ప్రత్యేక స్థానంలో నిలబెట్టాయి. 2012 సంవత్సరంలో ఆయన స్థాపించిన లోకల్ గైడ్ దినపత్రిక, రంగారెడ్డి జిల్లా కేంద్రంగా ప్రారంభమై, క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా తన పరిధిని విస్తరించుకుంది. ఈ పత్రిక ద్వారా ప్రజలకు సమగ్ర సమాచారం అందిస్తూ, స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ విశేష గుర్తింపు పొందింది. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషిస్తోంది. రాంరెడ్డి అనుభవం, ప్రతిభ, ప్రజా సమస్యలపై ఆయనకున్న అవగాహనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకం చేపట్టినట్లు సమాచారం. అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా ఆయన పాత్ర జిల్లాలోని పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణలో కీలకంగా ఉండనుంది. ఈ సందర్భంగా తనను అక్రిడేషన్ కమిటీ సభ్యుడిగా నియమించినందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు, అలాగే తనకు మద్దతు, శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ, రవీందర్ రెడ్డి, ప్రతి ఒక్కరికీ చిలకమర్రి రాంరెడ్డి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పాత్రికేయుల అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## గీతంలో ఎన్.సీ.సీ.పై అవగాహన




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ); గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని క్రీడలు, ఎన్.సీ.సీ. డైరెక్టరేట్ ఆధ్వర్యంలో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్.సీ.సీ) క్యాడెట్లకు సోమవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్.సీ.సీ.లోని పరిధి, శిక్షణ, అవకాశాల గురించి ఈ కార్యక్రమంలో పరిచయం చేశారు. ఈ సమావేశంలో, వార్షిక శిక్షణా శిబిరం (ఏటీసీ), గణతంత్ర దినోత్సవ శిబిరం (ఆర్డీసీ) తల్ సైనిక్ శిబిరం (టీఎస్సీ) ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) శిబిరంతో సహా వివిధ శిబిరాల ప్రాముఖ్యతను ఎన్.సీ.సీ. అధికారి, సీనియర్ క్యాడెట్లు వివరించారు. ప్రజెంటేషన్లు, వీడియోల ద్వారా, క్యాడెట్లకు మ్యాప్ రీడింగ్, దిక్సూచి వినియోగం, దూరాన్ని అంచనా వేయడం, క్షేత్ర సంకేతాలు, నిర్ధారిత సమయంలో టెంట్లు వేయడం, డ్రిల్, శారీరక శిక్షణ, ఆయుధ నిర్వహణ, సాంస్కృతిక మార్పిడి, జాతీయ స్థాయి పోటీలు వంటి కార్యకలాపాలను పరిచయం చేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, జట్టు స్ఫూర్తి, జాతీయ భావనను పెంపొందించడంలో ఈ శిబిరాల పాత్రను ఈ సందర్భంగా ప్రముఖంగా తెలియజేశారు. ఎన్.సీ.సీ. శిక్షణ కేవలం సాధారణ డ్రిల్స్ కు మాత్రమే పరిమితం కాదని, బాధ్యతాయుతమైన, ఆత్మవిశ్వాసం గల పౌరులుగా తీర్చిదిద్దే పరివర్తనాత్మక అనుభవాలను అందిస్తుందని ఈ కార్యక్రమం ప్రస్ఫుటీకరించింది. అసోసియేట్ ఎన్.సీ.సీ. అధికారి లెఫ్టినెంట్ ఎస్.అజయ్ కుమార్ సీనియర్ క్యాడెట్ల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు పోస్టు చేసిన వ్యక్తి అరెస్ట్..సైబర్ క్రైమ్ పోలీసులు

-డిసిపి సైబర్ క్రైమ్, సాయి మనోహర్, సైబరాబాద్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్ సోషల్ మీడియా వేదికలలో అసభ్య, అవమానకర, దూషణాత్మక వ్యాఖ్యలు పోస్టు చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి, నటి అనసూయ భారద్వాజ్ ఫిర్యాదు మేరకు, 2025 డిసెంబర్ 23 నుండి పలువురు వ్యక్తులు, కొన్ని సోషల్ మీడియా పేజీలు ఆమెపై దూషణాత్మక, అసభ్యకర, అపకీర్తి కలిగించే విధంగా వ్యాఖ్యలు, కంటెంట్‌ను పోస్టు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ చర్యలు ఆమె ప్రతిష్ఠకు భంగం కలిగించడంతో పాటు వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీశాయి అన్నారు. క్రైమ్ నెం. 81/2026 కింద బి.ఎన్.ఎస్ చట్టంలోని సెక్షన్లు 75, 79, 336(4), 351, 356, ఐటి యాక్ట్ 2000–2008 లోని సెక్షన్లు 66ఈ, 67 ప్రకారం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్‌లో కేసు నమోదు చేశారు. నిందితుడు, దోరెపల్లి చంటి (30), నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలం, ఆల్వాల గ్రామానికి చెందినవాడు. ఇతను అలియాస్ చంటిదొరపల్లి అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఫిర్యాదు దారిని లక్ష్యంగా చేసుకొని అసభ్యకర కంటెంట్‌ను ప్రచారం చేసినట్లు గుర్తించారు. ప్రస్తుతం నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియా వాడకంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. దూషణాత్మక, అసభ్య లేదా అవమానకర వ్యాఖ్యలు పోస్టు చేయకుండా ఉండాలి. ఇలాంటి పోస్టులు చట్టపరమైన చర్యలకు దారితీస్తాయి. ఏవైనా సైబర్ నేరాలు గమనించిన వెంటనే సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలి. ఇంకా వివరాల కోసం సైబరాబాద్ పోలీస్ అధికారిక సమాచార మార్గాలను అనుసరించండి.

## కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి)కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని కార్యాలయంలో దుండిగల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆకుల భరత్ కుమార్ కుమారుడి కంటి ఆపరేషన్ కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈరోజు తన కార్యాలయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. భరత్ కుమార్ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలలో తన చురుకైన భాగస్వామ్యానికి, నిబద్ధతకు విస్తృతంగా గౌరవించబడ్డారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోవటం జరిగింది , ఆయన కుటుంబం కష్టకాలంలో ఉంది. , ఆయన కుమారుడికి అత్యవసర కంటి ఆపరేషన్ అవసరం కావడంతో, కుటుంబంపై ఆర్థిక భారం పడింది. పరిస్థితిని అర్థం చేసుకుని వారి కుటుంబానికి తన కార్యాలయంలో వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తన నిబద్ధత గల కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పార్టీకి ఆయన చేసిన అంకితభావ సేవకు గౌరవ సూచకమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు అమరం గోపాల్ రెడ్డి , జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, భరత్ కుమార్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్, మహేష్ దారా, విష్ణు యాదవ్, వీరేష్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, అభి, మరియు కుటుంబ సభ్యులు ఆకుల భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ,పరీక్షా కేంద్రాల వద్ద 144 తరహా నిషేధాజ్ఞలు అమలు

- సైబరాబాద్ పోలీస్ కమిషనర్..డాక్టర్ ఏం రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి భద్రతలు కాపాడడం, ఎలాంటి అల్లర్లు, గందరగోళాలు లేదా ప్రజల ప్రశాంతతకు భంగం కలగకుండా ఉండేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్, బిఎన్ఎస్ఎస్ చట్టం సెక్షన్ 163 ప్రకారం అధికారాల ను వినియోగిస్తూ, ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి (తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ–(టిఓఎస్ఎస్) పరీక్షలు జరుగుతున్న అన్ని కేంద్రాల వద్ద కఠిన నిషేధాజ్ఞలు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, 2026 ఏప్రిల్ 20 నుండి 27 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపుగా చేరడం నిషేధం. అలాగే, పరీక్షా కేంద్రాల పరిధిలో 100 మీటర్ల లోపు ఉన్న ఫోటోకాపీ (జిరాక్స్), ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. మినహాయింపు లు, విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సైనిక సిబ్బంది, హోమ్ గార్డులు, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్, అంత్యక్రియల ఊరేగింపులు, ఈ ఉత్తర్వులను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## గర్భిని సోదరిమణులకు శ్రీమంతం...... అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా +స్మార్ట్ ఫోన్లు పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరు... గర్భిని సోదరి మణులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీమంతం కార్యక్రమం.....మన సమాజంలో అమ్మ తర్వాత అంతటి పాత్ర వహించేది అంగన్వాడీ టీచర్లు మాత్రమే-ఎమ్మెల్యే కనకయ్య ...చిన్నతనం నుండే విధ్యాబుద్ధులతో పాటు, సమాజం పట్ల మంచి మెలుకువలు నెర్పించేంత గొప్పతనం అంగన్వాడీ టీచర్ల సొంతం......తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతి పని సులభతరంగా,పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో అంగన్వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణి చేస్తుంది....సమన్య వ్యక్తిల మన కోసం పనిచేసే సీతక్క మనశాఖ మంత్రిగా ఉండటం మన ఆదృష్టం.....ఉద్యోగరిత్యా మీకు ఉన్న సమస్యల పరిష్కారం కొరకు మీ అందరిని మంత్రి సీతక్క దగ్గరికి తీసుకువెళ్ళి పరిష్కారం కొరకు క్రృషి చేస్తాం......పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలం చుక్కాలబోడు గ్రామపంచాయతి స్థానిక రైతు వేదికలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ గర్భిణీ సోదరీమణులకు శ్రీమంతం కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై టేకులపల్లి మండలంలోని అంగన్వాడీ టీచర్లు అందరికీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసి గర్భిణీ సోదరులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య .వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు ...ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్ నాయకులు ఇది గణేష్ స్థానిక సర్పంచులు ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.....

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి... అదనపు కలెక్టర్ లు

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం, ఏప్రిల్ 20:లోకల్ గైడ్ :ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాంతపు ప్రభాకరాచార్యులుచే సాహిత్య వనంలో వికసించిన 'కలికలు'

అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు అంకితం




అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట గడ్డపై ఓ అరుదైన సాహిత్య ఘట్టం ఆవిష్కృతమైంది. విద్యార్థుల మేధోమథనం నుంచి జాలువారిన కవితా సుమాల సమాహారం 'కలికలు' పుస్తకావిష్కరణ మరియు అంకితోత్సవం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నుల పండువగా జరిగింది. ప్రముఖ సాహిత్యవేత్త, విద్యావేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యుల సంపాదకత్వంలో రూపుదిద్దుకున్న ఈ అద్భుత కావ్యం సామాజిక బాధ్యతకు, సాహిత్య స్ఫూర్తికి నిలువుటద్దంగా నిలిచింది.?సాహిత్య స్ఫూర్తి – అరుదైన అంకితం?ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉంది. సమాజంలో అక్షర విత్తనాలు నాటుతున్న ప్రభాకరాచార్యులు, ఈ పుస్తకాన్ని విద్యావంతుడు, క్రీడాకారుడు మరియు విద్యారంగంపై మక్కువ గల అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు అంకితం చేయడం విశేషం. విద్యార్థులను సెల్‌ఫోన్‌ల మాయలో పడకుండా, అక్షర సేద్యం వైపు మళ్లించిన ఈ కృషిని చూసి సభ పులకించిపోయింది. ?పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు డిజిటల్ పరధ్యానంలో ఉన్న వేళ, వారిని సాహిత్యం వైపు మళ్లించడం గొప్ప సామాజికాంశం. ఈ అక్షర సేద్యం చేసిన ప్రభాకరాచార్యుల కృషి వెలకట్టలేనిదని, విద్యార్థుల శ్రమతో కూడిన ఈ పుస్తకాన్ని నాకు అంకితం ఇవ్వడం ద్వారా, నియోజకవర్గ విద్యాభివృద్ధిపై నా బాధ్యత మరింత పెరిగిందని, అశ్వారావుపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు వెల్లడించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు తీపి కబురు అందించారు.?ప్రపంచ రికార్డుల సాక్షిగా ఇటీవల నిర్వహించిన శతాధిక బాలకవి సమ్మేళనం అద్భుత విజయాన్ని సాధించి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించింది. ఈ సందర్భంగా సంస్థ అందజేసిన ధృవీకరణ పత్రాన్ని, జ్ఞాపికను మండల విద్యాధికారికి అందజేశారు. ?మండల విద్యాధికారి పి. ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత, పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ ఛైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ గారు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విద్యా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ చేస్తున్న కృషిని వక్తలు కొనియాడారు. 'కలికలు' కేవలం ఒక పుస్తకం కాదు, అది అశ్వారావుపేట విద్యార్థుల సృజనాత్మకతకు ఒక నిదర్శనం. గురువుల ప్రోత్సాహం, ప్రజాప్రతినిధుల మద్దతు తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఈ సభ నిరూపించింది.

## రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు. రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి నియామకం.



మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ రాంరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ దినపత్రిక జర్నలిస్ట్ లు , స్టాఫ్, అడ్వటైజింగ్ సిబ్బంది.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని సోమవారం ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డికి అవకాశం దక్కింది. తనకు రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేసవిలో తగిన నీరు తీసుకోవాలి: ప్రభుత్వ వైద్యులు ఎండి అనిల్ కుమార్



మధిర :లోకల్ గైడ్ :ఎండలు రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్న దశలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర ప్రభుత్వ వైద్యులు ఎండి . కనకపుడి అనిల్ కుమార్ సూచించారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగా నమోదవు తున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉంటుందని అన్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని తెలిపారు. ఒకవేళ తప్పనిసరిగా వెళ్ళవలసివస్తే తలకు టోపీ, ముఖానికి రుమాలు కట్టుకోవాలని, వేసవిలో తగినంత నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. జంక్ ఫుడ్స్, మద్యం వంటి వాటికి దూరంగా ఉండాలని, వడదెబ్బ లక్షణాలైన కళ్ళు తిరగడం, వాంతులు, అలసట, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి వాటిని గుర్తించి వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావణం ఇప్పించాలని తెలిపారు. ఆరోగ్యం మెరుగు పడకపోతే మెరుగైన చికిత్స కోసం మధిర ఎన్జీవోస్ కాలనీలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశా కార్యకర్తలు, అంగన్ వాడీ కేంద్రాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ఓ ప్రకటనలో తెలిపారు.

# వసతిగృహం బాలికలుపిల్లలతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



లోకల్ గైడ్ ప్రతినిధిమహబూబాబాద్ జిల్లా :ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు వారం రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వసతి గృహాలు సంక్షేమ విద్యాసంస్థలలో సంక్షేమ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి,ఏహబూబాబాద్ జిల్లా గూడూరు మరిమిట్టా మహాత్మ జ్యోతిరావు పూలే వసతిగృహం బాలికలు లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొని పిల్లలతో కలిసి భోజనం చేశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహంలో పరిసరాలను పరిశీలించారు,ఈ వారం రోజులలో ప్రతిరోజు ఒక థీమ్ ద్వారా వసతి గృహాలలో సానిటేషన్, మైనర్ రిపేర్, హెల్త్, స్టోర్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,వసతి గృహంలోని స్టోర్ గది, తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత వసతి గృహాల సిబ్బంది ఆదేశించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది కి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని సూచించారు, విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు, డైట్ మేను ప్రకారం పక్కాగా నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని, విద్యతోపాటు క్రీడా మానసిక వికాసం తదితర అంశాలపై శిక్షణ ఇప్పించాలని, సమ్మర్ క్యాంపు ల ద్వారా పిల్లలకు క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించాలన్నారు, పిల్లల యొక్క విద్యాసామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ తరగతుల ద్వారా అత్యాధునిక వినూత్న రీతిలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు సూచించారు,అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, ఈ వారం రోజులు అన్ని విద్యాసంస్థలలో రోజువారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి ఏప్రిల్ 26 వరకు వారం రోజులు జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను నిర్వహించడం కోసం ఇప్పటికే పక్కా ప్రణాళికతో ప్రతి ఒక్కరికి వసతి గృహాలు హాస్టల్స్, విద్యాసంస్థలను కేటాయించడం జరిగిందని తెలిపారు,కలెక్టర్ వెంట గూడూరు తాసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో జర్నలిస్టుల సమన్వయానికి కీలక అడుగు

-రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీ నియామకం

-చిలకమర్రి రాంరెడ్డికి కీలక బాధ్యత




రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి జిల్లా అక్రిడేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ సంబంధిత అధికారుల ప్రొసీడింగ్స్ విడుదలయ్యాయి. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, మీడియా సంబంధిత అంశాల సమన్వయం కోసం ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుంది. ఈ కమిటీలో వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో పాటు పెద్ద, మధ్య, చిన్న పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో, వీడియో జర్నలిస్టుల ప్రతినిధులకు సభ్యత్వం కల్పించారు. అలాగే టీజీఎస్ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే, ఐ అండ్ పీఆర్ శాఖ అధికారులు కూడా సభ్యులుగా ఉండనున్నారు. ప్రత్యేకంగా, లోకల్ గైడ్ ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డిని కమిటీ సభ్యునిగా నియమించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఎన్నో సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో సేవలందిస్తున్న ఆయనకు ఈ నియామకం రావడం పత్రికా వర్గాలశ్రీశీ హర్షం వ్యక్తమవుతోంది. స్థానిక సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న లోకల్ గైడ్ ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి అనుభవం కమిటీకి మేలు చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆంధ్రజ్యోతి, సియాసత్, దిశ, టీవీ5, టీవీ9 వంటి ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు కూడా ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయ్యారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో, అక్రిడేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేయడంలో ఈ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సోమవారం కలెక్టటేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీదారుల నుండి 141 దరఖాస్తులు స్వీకరించారు.



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20:వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన, సంబంధిత శాఖాధికారులతో వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# మధిర లో ప్రియతమ నాయకులు నిత్యకృషి వలుడు , విజనరీ లీడర్,నారాచంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కేకు కట్ చెసిన ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాదం.




మధిర :లోకల్ గైడ్ :మధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోవుదయం 9:30 గంలకు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారచంద్రబాబు నాయుడు గారి జన్మదిన కార్యక్రమము పట్టణ అధ్యక్షులు మల్లాదిహనుమంతరావు అధ్యక్షతన ,ముఖ్యఅతిధిగా డాక్టర్ వాసిరెడ్డి రామనాదం పాల్గొని,కేకు కట్ చేసినారు చావ శివాజి గారి చౌజన్యంతో ఏర్పాటు చెసిన జిలుగుమాడు లో వికలాంగుల సేవా సంస్థ లొ అన్నదానం కార్యక్రమమం ను, మధిర 100పడకల హాస్పిటల్ లో పండ్లు మజ్జిగ పాకెట్లు పంచారు. ఈ కార్యక్రమములొ రామనాదం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మంచి పట్టుదల, కార్యదీక్ష ,ముందుచూపు గల వ్యక్తి అని,ఆర్దిక ఇబ్బందుల్లో కూడా సంపద సృష్టించ గలిగిన నాయకుడని,దేశ విదేశ లలోనే పేరున్న నాయకుడని,యంతమంది ఎన్ని అవహేళ్లనలు చెసినా అమరావతి ని రాజదానీ గా నిలుపుటె కాక 73 వేల యకరాల భూసేకరణ చెసిన మహామనీషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ బొడెపుడి రేవతి,17వ వార్డు కౌన్సిలర్ ములకలపల్లి వినయ కుమార్,పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు వేల్పూల కొండ,కొనెరురాణి,మెడెపల్లి రాణి,పాశం రామనాదం, అనుమొలు సతీశ్, వెరవల్లి కోటేశ్వరరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు,కృష్ణ,జానీ,పోతినేనీ కోటేశ్వరరావు ,మాదవరావు,మన్నెపల్లి రత్నకుమారి,జమ్ముల కోటేశ్వరావు, వాసిరెడ్డి ఈశ్వరరావు, చెన్నం స్వామి,చేకూరి రవి, ఆశీర్వాదం,చటారి ముసిలి,యెసొబు,దాసు మరియు ముఖ్య నాయకులు,పాల్గొన్నారు.

# మహాత్మ బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించారు



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20కామారెడ్డి:బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీ విక్టర్ గారు మరియు శ్రీ మధు మోహన్ గారు మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134--1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి మరియు లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు.'కాయక? కైలాస' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమ...

# పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సాంబయ్య

మధిర :లోకల్ గైడ్ : మధిర : పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు తెలియజేయునది ఏమనగా, మధిర ఖాజిపురం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించ బడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు(ప్రిన్సిపాల్) కె. సాంబయ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 13 వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణా తరగతులు రేపటి నుండి (21/04/2026) ప్రతి రోజు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూ...

# సిద్ధాంతపు సాత్విక్ ను అభినందించిన ఎం.ఎల్.ఎ జారే




అశ్వారావుపేట, లోకల్ గైడ్: కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయాలు వెతుక్కుంటూ వస్తాయని తద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని అశ్వారావుపేట యం.ఎల్.ఎ జారే దినారాయణ అన్నారు. అశ్వారావుపేట కు చెందిన ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు కుమారుడు సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారాచార్యులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 కి గాను 466 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ 4వ ర్యాంకు సాధించాడు. స్థానిక వి.కెడి.వి.ఎస్ రాజు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అశ్వారావుపేట హైస్కూల్ లో సోమవారం జరిగిన ఓ కార్యక్రమానికి సాత్విక్ ను పిలిపించి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక్ పట్టుదలతో చదివి విజయాన్ని సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని రెండవసంత్సరంలో కూడా ఉత్తమ ఫలితాలను సాధించాలన...

# అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ

కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలు




లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20:కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజన్ జూనియర్ కళాశాలలో ఇటీవలే పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఉచిత మెటీరియల్ ను డైరెక్టర్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు,ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారికి ఉచితంగానే పాలిటెక్నిక్ మెటీరియల్ అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. సరియైన ప్రణాళికతోనే పాలిటెక్నిక్ లో సీటు సాధించడం జరుగుతుందని దానికి కావాల్సిన శిక్షణను అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని అన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల గృహప్రవేశం ఘనంగా

లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్ గౌడ్, సర్పంచ్ ఐరేని నర్సయ్య



లోకల్ గైడ్ కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20దోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇద్దరికి ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన నూతన గృహంలో లబ్ధిదారులు పెద్ది రేవంతి -చందు, పిన్నమ్ మాధవి -రాజు దంపతులకు గృహప్రవేశం శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ హాజరై దంపతులను అభినందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలను అందజేసి ఆశీర్వదించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి, పేదలకు గూడు సౌకర్యం కల్పించామని నాయకులు తెలిపారు. గ్రామంలో ఈ గృహప్రవేశం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, పెద్ది రేవతి చందు, కుమ్మరి రాజు, షమ్మీ, నయీం,రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.""

# పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 20:లోకల్ గైడ్ :పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారు.ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి.హెచ్.సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు.గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వరుడు చూపిన బాటలో నడవాలి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 20లోకల్ గైడ్ ::సద్గురువు బసవేశ్వరుడు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలో బసవేశ్వర స్వామి చిత్రపటానికి పశ్చిమాద్రి సంస్థాన విరక్త విరక్త మఠ స్వాములు సిద్ధలింగ మహా స్వామి , మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేసి ఆ మహానీయునీ చరిత్రను కొనియాడారు.ఆయన చూపిన బాటలో నడిస్తే సమాజం బాగుపడుతుందని ప్రతి ఒక్కరు ఆయన మార్గా న్ని అనుసరించాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జనార్ధనమ్మ,ఉప సర్పంచ్ రాజు, మాగనూరు, కృష్ణ మండలాల నాయకులు శివరాజ్ పాటిల్ ,డాక్టర్ సురేష్ కుమార్ ,నారాయణ, అశోక్ గౌడ్ ,మల్లేష్ మంజునాథ్ ,సిద్ధరాంరెడ్డి,ఏం. వెంకటయ్య, కనుక రాజ్ తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం

మార్కెట్ చైర్మన్ శివారెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 20లోకల్ గైడ్ ::కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదోడి సొంతింటి కల సాకా రం అవుతున్నదని నారాయ ణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ .సదా శివారెడ్డి అన్నారు. సోమవారంఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సహకారంతో నారాయణ పేట మండల పరిధిలోని బైరం కొండ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్య క్రమం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాంపురం శివారెడ్డి ,నాయకులు సిద్దిరాంరెడ్డి, వెంకట్ రెడ్డి, ధర్మోజి,సాయి, బాబు గ్రామస్తులు నాయకులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం అభినందనీయం అని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇళ్లలో సంతో షంగా జీవించాలని ఆకాం క్షించారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 20:లోకల్ గైడ్ :నారాయణ పేట నియోజక వర్గం దామరగిద్ద మండలం కందేన్ పల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు పేరు మీద ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు.కార్యకర్తలకు ప్రజలకు అల్పాహారం పంపిణీ చేసి కార్యకర్తలు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి పార్లమెంటు నియోజకవర్గం రాములు యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు స్ఫూర్తితో టీడీపీని పటిష్టం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సర్పంచ్ మొగులప్ప,ప్రధాన కార్యదర్శి అశోక్,నాయకులు వీరన్నగౌడ్, బుగ్గప్ప, కనకప్ప,నారాయణ,శివకుమార్,ఆంజనేయులు,శివ,భీంశప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉధంపూర్ లో లోయలో పడిన బస్సు.. 15మంది మృతి



శ్రీనగర్ : జమ్మూ-కశ్మీర్‌లోని ఉధంపూర్ లో సోమవారం బస్సు లోయలో పడిన ఘటనలో సుమారు 15 మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. రామ్‌నగర్ నుండి ఉధంపూర్ వెళ్తుండగా మధ్యలో జాలో అనే ప్రాంతంలో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. కొండ మలుపు వద్ద దారి కనిపించకపోవడంతో బస్సు లోయలో పడిందని, ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఉధంపూర్ డీఐజీ శివకుమార్ శర్మ పేర్కొన్నారు. 15 మంది మరణించగా, మరో 20 మంది తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉధంపూర్ బస్సు ప్రమాదం హృదయ విదారకమని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## మణిపూర్ లో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న 21మంది అరెస్ట్



ఇంఫాల్ : మణిపూర్ లోని ఇటీవల హింసాకాండకు సంబంధించి 21మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శనివారం మణిపూర్ లోని ఇంఫాల్ వెస్ట్ జిల్లాలో నిర్వహించిన ర్యాలీలో హింసాకాండ చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఆందోళనకారులు భద్రతా సిబ్బంది వాహనాలపై రాళ్లు రువ్వడం, పెట్రోల్ బాంబులు విసరడంతో ముగ్గురు సిబ్బంది గాయపడ్డారని సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. మణిపూర్ లో కొనసాగుతున్న హింసాకాండ, బంద్ నేపథ్యంలో, రాష్ట్రంలో బిజెపి బహిష్కరిస్తున్నట్లు ఒక సంస్థ ప్రకటించింది. పౌరులపై దాడులను నిలువరించడంలో విఫలమైన బిజెపి, నేతలను బహిష్కరిస్తున్నట్లు ఇంఫాల్ లోయలోని మైతేయి సంస్థ -కోఆర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటి ' (కొకోమి) ఆదివారం తెలిపింది. పౌరులపై దాడులను ఎందుకు నిలువరించలేకపోతున్నారో వివరిస్తూ ముఖ్యమంత్రి యుమ్నం ఖేమ్ చంద్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అమాయకపు ప్రజలను హత్య చేయడమే ప్రధాన అజెండాగా కలిగిన ఉగ్రవాదులు, మిలిటెంట్లను అడ్డుకోవడాన్ని పట్టించుకోకుండా సిఎం తన వ్యక్తిగత పర్యటనలో బిజీగా ఉన్నారని కొకోమి నేత శాంతా సహక్ పామ్ మండిపడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలోని ట్రోంగ్లావోబి గ్రామంలో ఒక ఇంటిపై జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులు మరణించిన ఘటనతో రాష్ట్రంలో మళ్లీ అశాంతి నెలకొంది. బాంబుదాడికి కారణమైన వారిని ఏప్రిల్ 25లోగా అరెస్ట్ చేయాలని మైతేయి మహిళా సంఘాలు, పౌర సంస్థలు పిలుపునిచ్చాయి.

## విజయ్ ఎన్నికల ర్యాలీలో అనూహ్య ఘటన




చెన్నై: తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండడంతో పార??టీల నేతల ప్రచారంలో మరింత జోరు కనపడుతోంది. అన్ని పార్టీల ప్రధాన నేతలు ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. అలాగే, టీవీకే అధినేత విజయ్ సోమవారం పొన్నేరి అసెంబ్లీ నియోజకవర్గం పంచట్టి సహా పలు ప్రాంతాల్లో భారీ రోడ్‌షో నిర్వహించారు. ప్రచారం సమయంలో ఓ కొత్త జంట విజయ్ వద్దకు వచ్చింది. వారిని విజయ్ తన వాహనం మీదకు ఎక్కించుకున్నారు. దీంతో ఆనందం పట్టలేక పెళ్లికూతురు ఉబ్బితబ్బిబ్బయిపోయింది. పెళ్లికొడుకు, పెళ్లికూతురిని విజయ్ ఆశీర్వదించాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కొత్త దంపతులు విజయ్ కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. విజయ్ తన జేబు నుంచి ఒక బహుమతిని తీసి ఆ జంటకు ఇచ్చారు. వధువు-వరుడు విజయ్ చేతులను ముద్దుపెట్టుకొని, ఆయన పాదాలను తాకుతూ కనిపించారు. వరుడు విజయ్‌ను ఆలింగనం చేసుకున్నాడు. విజయ్ ఆ జంట చేతులను పైకి ఎత్తి విజయం మనదే అనే సంకేతం చూపించారు. పరమానందంలో ఉత్సాహంతో ఉన్న వధువు జన సమూహాన్ని అభినందిస్తూ విజిల్ వేసింది. తమిళనాడు ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగుతుంది. ఓట??ల కౌంటింగ్ మే 4న జరుగుతుంది. ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో ప్రచారంలో నేతలు దూకుడుగా పాల్గొంటున్నారు.

## రాజస్థాన్ రిఫైనరీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం




జైపూర్ : రాజస్థాన్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మరికొన్ని గంటల్లో ప్రధాని మోదీ చేతుల మీదిగా ప్రారంభం కానున్న ఆయిల్ రిఫైనరీ కేంద్రంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 20 ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నాయి. మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రధాని మోదీ మంగళవారం (ఏప్రిల్ 21, 2026) రాజస్థాన్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన బలోత్రాలోని పచ్‌పద్రలో దేశపు తొలి గ్రీన్‌ఫీల్డ్ సమీకృత రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను దేశానికి అంకితం చేయనున్నారు. రూ.79,450 కోట్లకు పైగా పెట్టుబడితో చేపట్టిన ఈ చారిత్రాత్మక ప్రాజెక్ట్ భారత్ ఇంధన, పెట్రోకెమికల్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. అయితే,ఇప్పుడీ ఈ రిఫైనరీ కేంద్రంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించనున్న తొలి గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్.ఇందులో క్రూడ్ ఆయిల్‌ను రిఫైన్ చేయడమే కాకుండా,పెట్రోకెమికల్ ఉత్పత్తులు తయారు కానున్నాయి.

# నీటి గుడి




కాశీలోని ఒక ముసలామెకు రోజులు ముగిశాయి. యమభటులు వచ్చి 'అవా... బయలుదేరు...' అంటే ఆమె అందుకే కాచుకుని ఉన్నట్టు ఒకటీ అరా వస్తువులు ముల్లె కట్టుకొని 'పదండి నాయనా'... అని కదలబోయింది. విష్ణుభటులు ప్రత్యక్షమయ్యారు. 'మీరెందుకు వచ్చారు' అన్నారు యమభటులు ఆశ్చర్యపోయి. 'ఈ అవ్వ మా కేండేటు. స్వర్గానికి పిల్చుకపోవడానికి వచ్చాము' అన్నారు. 'అంత ఘనకార్యం ఏం చేసిందీ అవ్వ. కొంపదీసి యజ్ఞాలుగానీ చేసిందా' అన్నారు యమభటులు. 'అంతకు మించే చేసింది. అవ్వకు కొడుకూ బిడ్డా ఎవరూ లేరు. ఉన్న ఒక్క ఇల్లు అమ్మేసి ఈ కాశీలో చలివేంద్రం పెట్టింది. ఇక్కడ రోజూ వచ్చే భక్తులు, బైరాగులు ఈమె పెట్టిన కుండల్లోని నీళ్లు తాగి దప్పిక తీర్చుకున్నారు. ఒక్క దప్పిక తీరిస్తే నూరు అశ్వమేధ యాగాల పుణ్యం. మరి ఈమె పుణ్యం లెక్కవేయడానికి మీ చిత్రగుప్తుడి చిట్టాపద్దులు సరిపోతాయా' అని అవ్వను పల్లకీ ఎక్కించి, పూలవానలో స్వర్గలోకానికి తోడ్కొని వెళ్లారు. ఈ ఎండల్లో వినదగ్గ కథే ఇది. అదేమిటో యుగాలు గడిచినా రంతిదేవుణ్ణి తలదన్నే ఉదారపురుషుడే కానరావడం లేదు. దానాలకు అన్నీ పోగా 48 రోజులు ఉపవాసం ఉన్న రంతిదేవుడికి కొంత జావా, కొన్ని నీళ్లు దక్కాయి. జావ తాగబోతే ఒక బ్రాహ్మణుడు వచ్చి 'ఆకలి' అన్నాడు. ఇచ్చేశాడు. నీళ్లు తాగబోతుంటే ఒక శూద్రుడు వచ్చి 'దప్పిక' అన్నాడు. ఇచ్చేశాడు. పాత్రలో ఉన్న చివరి నీటి చుక్కలను తాగుదామనుకునేలోపు ఒక పంచముడు వచ్చి 'అయ్యా... దప్పికతో చచ్చేలా ఉన్నాను' అనంటే ఆ చివరి నీటి చుక్కలతో పంచముడి పెదవులు తడిపాడు. అప్పుడు ఆగలేక విష్ణువు ప్రత్యక్షమై 'నీ త్యాగం ముందు నా వైకుంఠం దిగదుడుపు' అన్నాడు. 'నీకేం కావాలో కోరుకో' అనీ అన్నాడు. 'నాకేం వద్దు. ఈ లోకంలో ఎవరినీ దప్పికతో ఉంచొద్దు' అన్నాడు రంతిదేవుడు. 'తథాస్తు' అన్నాడు విష్ణువు. ఈ భగభగమండే ఎండల్లో అలా రోడ్డు మీద వెళితే ఈ 'తథాస్తు' ఏ మేరకు సిద్ధించిందో తెలుస్తుంది. పనుల మీద ఊరుగాని ఊరుకు వస్తారు చాలామంది. ఉన్న ఊళ్లోనే రెక్కాడితేగాని డొక్కాడని బతుకుకై బయలుదేరుతారు చాలామంది. జనుల ఆకలి తీర్చడానికి తిండి బుట్టలు వీపున కట్టుకుని తిరిగేవారు వేలమంది. ఇక ఈ దేశంలో కోట్ల మందికి ట్రంకు రోడ్డే ఆఫీసు, మెయిన్‌రోడ్డే షాపు. కాసింత చెట్టు నీడ కూడా దొరకని ఈ పొడవైన, నిర్దాక్షిణ్యమైన, నల్లటి రోడ్డు మీద వేసవిలో బతుకులు వెళ్లమార్చే వారంతా ఉష్ణాన్ని తట్టుకోగలరేమోగానీ దప్పికను తట్టుకోగలరా? ఏం కావాలి వీరికి? మన మనసు చల్లదనం. అది మన చేత పెట్టించే చలివేంద్రం. తడి గుడ్డ కట్టిన, చూడగానే ప్రాణం లేచి వచ్చే చల్లని మంచినీరు! 'అప ఏవ ససర్జాదౌ' స్మృతివాక్యం. అంటే 'పరమాత్ముడు మొదట నీరు సృష్టించాడు'. నారము-- నీరును, ఆయనము-- నివాసము చేసుకున్నవాడు నారాయణుడు. 'నీటిలో రుచిని నేను' అన్నాడు భగవద్గీతలో కృష్ణుడు. నీళ్లతో సేవ చేయడమంటే దేవునికి పూజ చేయడమే. 'పానీయం పరమం దానం'. నీటిదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పది. పామరులు ఈ మాటనే 'కుండలో నీళ్లు పోస్తే పుణ్యం వాగు పారినట్టు' అన్నారు. 'దాహం అన్నవాడికి లేదనకు. లక్ష్మి ఇల్లు కదలుతుంది' అని హెచ్చరించారు. ఉత్తర భారతాన 'ప్యావూ' అని పిలిచే చలివేంద్రాల సంస్కృతి ఉంది. ఇంటి బయట, వీధి చివర ఎవరో అజ్ఞాతవ్యక్తులు పెద్ద పెద్ద రజాయిలు పెట్టి నీళ్లు నింపుతుంటారు. ఎండన పడి వెళ్లేవాళ్లంతా తాగుతుంటారు. అజ్ఞాతంగా ఎందుకు? దప్పిక తీర్చి చెప్పుకోకూడదు. దప్పిక తీర్చామని అహానికి పోకూడదు. దప్పిక తీరినవారు ఫలానా వారికి రుణపడ్డామని అనుకోకూడదు. నీరు దైవసొత్తు. మనిషి సృష్టించింది కాదు. దైవసొత్తును మరో మనిషికి చేరవేయడంలో మన ఘనకార్యం ఏముంది? మరైతే మన దేశంలో చలివేంద్రాలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏదో తెలుసా? కేరళ. గతంలో తెలుగునాట ఎండలు వస్తే పోటీలు పడి చలివేంద్రాలు పెట్టేవారు. ఇప్పుడు రీల్స్ చూడటంలో పడి బిజీగా ఉంటున్నారు. గ్లాసెడు నీరు ముంచి ఇచ్చి పోగేసుకునే సంతృప్తికి కౌంటింగ్ మెషీన్ లేదని వీరికి తెలిసేదెలా? ఎండాకాలంలో పుణ్యయాత్రలకు రెడీ అవుతుంటారు చాలామంది. మంచిదే. కాని మన ఇంటి ముందే ఒక గుడి కట్టే వీలుండే ఈ కాలాన్ని మిస్ చేసుకోవద్దు. నీటి గుడి కట్టండి. నీరున్న కుండలో దేవుడు ఉన్నాడు!

# ముందుచూపు



భగభగమండే ఎండల తరువాత మొదలయ్యే ఖరీఫ్ కాలం... అన్నదాతకు ఆశలతో పాటు అనేక కష్టనష్టాలను కూడా మోసుకొని రావడం ప్రతి ఏటా మామూలే! విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పెట్టుబడి ... తదితర అవసరాలు నలువైపుల నుంచి చుట్టుముట్టి రైతాంగానికి సమస్యలుగా పరిణమిస్తాయి. ఇందులో సాగునీటికి అవసరమైన వర్షాలు తప్ప మిగతావన్నీ ప్రభుత్వాల సన్నద్ధతతో, ముందుచూపుతో ముడిపడి ఉన్నవే! అయినా, ప్రతి ఏటా పాలకులు నిర్లక్ష్యం వహించటం వల్ల, ముందస్తుగా అవసరమైనన్ని విత్తనాలూ, ఎరువులూ సమకూర్చకపోవటం వల్ల రైతులు నానా అగచాట్లకూ గురై, గత్యంతరం లేని పరిస్థితుల్లో రోడ్డెక్కడం, ఆందోళనలకు దిగటం పరిపాటిగా వస్తోంది. పుండు మీద కారం చల్లినట్టు- ఈసారి ఈ కష్టాలన్నింటికీ తోడు ఒకవైపు అమెరికా యుద్ధోన్మాద పర్యవసానం కూడా మన రైతాంగంపై పడుతోంది. మరోవైపు ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని, రుతు పవనాలూ మందగిస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఈపాటికే హెచ్చరించింది. ఈ కారణాలను సాకుగా చూపించి, చేతులు ఎత్తేయకుండా- ముందుగానే మేల్కొని తగిన సన్నాహాలు చేయడం, సకాలంలో సహాయ సహకారాలు అందివ్వడం పాలకులు తమ తక్షణ కర్తవ్యంగా పెట్టుకోవాలి. చిన్న కమతాల్లో కూడా ట్రాక్టరు ఆధారిత వ్యవసాయం నేడు సర్వసాధారణం అయిపోయింది. ట్రాక్టరు, మోటారు వంటి యంత్ర సాధనాలు నడవాలంటే డీజిలు చాలా అవసరం. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధ బీభత్సం చమురు దిగుమతుల పైనా, ఎరువుల తయారీకి ఉపయోగపడే ముడిసరుకు రవాణాపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. దీంతో పాటు రష్యా, ఇరాన్‌ల నుంచి మన దేశ చమురు దిగుమతులపై అమెరికా ఆంక్షలు విధించటం మరొక శరాఘాతం. ఏటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను మనదేశంలో ఉపయోగిస్తున్నారు. ఇందులో అత్యధికం మనదేశంలోనే తయారవుతున్నప్పటికీ- ముడిసరుకుల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. సాధారణ పరిస్థితుల్లోనే మన రైతులకు అవసరమైన పరిమాణంలో ఎరువులను సకాలంలో పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇప్పుడున్న ప్రతికూల పరిస్థితుల్లో ప్రత్యేకంగా పూనుకుంటే తప్ప- అవసరమైన ఎరువులు, రుణాలు వంటివి సకాలంలో సమాకూరవు. ఇప్పటికే పశ్చిమాసియాలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణంలో రైతాంగానికి ఎంతో నష్టం తెచ్చి పెడుతోంది. రొయ్యలు, బియ్యం, పండ్లు, పూలు వంటి వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ఆగిపోయి, కష్టకాలం దాపురించింది. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరిగి, ఎల్ నినో పరిస్థితులు తలెత్తటం ఈ ఏడాది వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మే -- జులై నెలల మధ్య వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, అక్టోబరు వరకూ ఉండొచ్చుని అంటున్నారు. దీనివల్ల మనకు ఎక్కువ వర్షపాతాన్నిచ్చే నైరుతి రుతు పవనాలు మందగించి, తీవ్ర వర్షాభావం ఏర్పడవచ్చు. ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు రూపొందించి, కార్యాచరణకు పూనుకోవాలి. సాగుకు అవసరమైన సరంజామాను సమకూర్చాలి. వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతలకు అనుగుణంగా ఎక్కడ ఏ పంట వేయాలో వ్యవసాయ శాఖ ద్వారా మార్గనిర్దేశనం చేయాలి. మే 15 నాటికే కాలువల్లో నీరు విడుదల చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పరిస్థితులకు తగినట్టుగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. అయితే, పొలాలకు ముందుగా నీరివ్వటంతోనే సరిపోదు. అంతకన్నా ముందుగానే అవసరమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు ఏర్పాటు చేయాలి. నీటిఎద్దడి పరిస్థితి ఎదురైతే- ఏం చేయాలో అవసరమైన సన్నాహాలు చేయాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, ఏ ప్రాంతంలో రైతులకు ఏది అవసరమో అది వెనువెంటనే అందించే సన్నద్ధత, యంత్రాంగ ఏర్పాటూ ఉండాలి. ప్రపంచ పరిస్థితుల్లోనూ, ప్రకృతిలోనూ ప్రతికూలతలు పొటమరిస్తున్న వేళ ... పాలకులు ప్రదర్శించే ముందుచూపే రైతాంగానికి రక్ష. అయితే, అది మాటలకు, ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలో చూపటం నేడు చాలా అవసరం.

# కరెంటు తిరకాసు



ఏ తరగతి వినియోగదారులకూ విద్యుత్ చార్జీల పెంపు లేదని, 2024-25 ట్రూఅప్ చార్జీల భారాన్ని కూడా నివారించామంటూ 2026-27 టారిఫ్ ఆర్డర్ విడుదల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఛైర్మన్ ప్రకటించడం ప్రజలకు ఊరటగా అనిపిస్తుంది. కానీ, విద్యుత్ వినియోగదారులకు ట్రూఅప్, టారిఫ్ భారాలు మోపకపోయినా ఇంధన సర్దుబాటు చార్జీలు మాత్రం కొనసాగుతాయని చెప్పడంతో ప్రమాదం పొంచివుందని తేలింది. కొన్నేళ్లుగా వినియోగదారుల నుంచి ప్రతినెలా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ఎలాంటి విచారణ నిర్వహించకుండానే యూనిట్‌కు 40 పైసలకు మించకుండా వసూలు చేసిన విషయం తెలిసిందే. ఇక నుంచి ఈ 40 పైసలకు పరిమితం కాకుండా ఎంతైనా పెంచి వసూలు చేసుకోవచ్చునని ఇటీవల నియంత్రణ మండలి ఉత్తర్వులు జారీ చేసిన విషయం అందరికీ తెలిసిందే! డిస్కమ్‌లు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.17,508.17 కోట్ల రెవెన్యూ లోటును ప్రతిపాదించగా ఎపిఇఆర్‌సి రూ.15,790.57 కోట్లకు అనుమతించింది. ఈ లోటును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని వెల్లడించింది. సమయ ఆధారిత (టైం ఆఫ్ డే) వేళల ధరలు మార్చేందుకు, సోలార్ రూఫ్ టాప్ వినియోగదారులకు నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో బిల్లింగ్ చేసేందుకు, గ్రీన్ పవర్ కేటగిరి తొలగించడానికి డిస్కమ్‌లు ప్రతిపాదనలను తిరస్కరించడం వరకు సానుకూల విషయాలే. ఇదిలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు అప్పు తెచ్చుకోవడానికి కేంద్రం విధించిన షరతులకు అంగీకరించి, ప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయాలని అంతకు రెండు రోజులముందు మార్చి 23న ప్రభుత్వం జిఓ 22ను జారీ చేయడం వినియోగదారులపై దొంగ దెబ్బ లాంటిది. సాధారణ వినియోగదారులందరికీ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేయడానికి ముందు ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు వాటిని బిగించాలని జిఓలో పేర్కొనడం ద్వారా ఇకపై రాష్ట్రమంతటా స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తారన్నది సుస్పష్టం. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలను ఆయా శాఖాధిపతుల (హెచ్‌ఒడి), వేతన చెల్లింపు అధికారుల (డిడిఒ) వారీ స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను బిగించాలని, చెల్లించిన డబ్బు మేరకు కరెంటు వినియోగించాక రీఛార్జి చేయకపోతే డిస్కనెక్ట్ చేయాలని జిఓలో ఆదేశించడం దారుణం. ఎన్నో ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించని పరిస్థితి అనుభవైకమే! కనుక ప్రీ పెయిడ్ మీటర్లు బిగించాక బిల్లుల చెల్లింపు తేడా వస్తే విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, తుపాను షెల్టర్లు తదితర సామూహిక ప్రజా వినియోగ భవనాలకు హఠాత్తుగా కరెంటు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. విద్యార్థులు, ఆయా తరగతుల ప్రజలు కష్టాలపాలవుతారు. గతంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఉద్యమాలు, ఆందోళనలు చేయడమే గాక హైకోర్టులో కేసు కూడా దాఖలు చేసిన విషయం వారు మర్చిపోయినా జనానికి గుర్తుంటుంది. ప్రతిపక్షంలో ఉండగా వాటిని వ్యతిరేకించిన వారు అధికారానికి వచ్చాక ఇలా ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడటం తగదు. విద్యుత్‌రంగ సమర్థతను పెంచడానికి సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రజలను మభ్యపెట్టిన ప్రభుత్వ అసలు నైజం ఈ జిఓతో బట్టబయలైంది. ప్రజలపై విద్యుత్ భారాలు వేయడంలోనూ, స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల విషయంలోనూ గత వైసిపికి, ఇప్పటి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఏమీ తేడా లేదని ప్రజలు అర్థం చేసుకుంటారు. అదానీ నుండి సెకి ద్వారా విద్యుత్ కొనుగోలులో గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు అమెరికాలో కేసులు నమోదైనా ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు సరికదా ఇటీవల సరఫరాకు ఉత్తర్వులివ్వడం దాన్ని మరింత బలపరుస్తోంది. కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చడం, కేంద్ర బిజెపి సర్కారుకు లొంగివుండడంలో దొందూ దొందే అన్నది జనవాక్యం. ఏది ఏమైనా ప్రజలకు తీవ్ర హాని కలిగించే స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లపై నిర్ణయాన్ని, జిఓ 22ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. వెంటనే ప్రజలు రోడ్డెక్కకపోయినా అసంతృప్తి రాజుకొని ఏదో ఒకనాటికి ఉద్యమ జ్వాలగా ఎగుస్తుంది. తస్మాత్ జాగ్రత్త!

# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ఆందోళన
# కార్మికశాఖ మంత్రి ఇలాకాలో రోడ్డున పడ్డ కార్మికులు

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం మూలంగా విధులకు దూరమైన కార్మికులు

కొత్త టెండర్ ద్వారా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి....




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతు మందమర్రి సింగరేణి ఏరియా పరిధిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు గత12సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని,గత 2నెలల నుండి సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల నేటి వరకు టెండర్ వేయకపోవడం వల్ల కార్మికులు ఉపాధికి దూరమై కుటుంబ పోషణ,ప్రతిరోజు నిత్యవసర వస్తువులకు,ఇంటి అద్దెలకు,పిల్లల చదువులకు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.గత కొన్ని రోజులుగా కార్మికులు మందమర్రి ఏరియాలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న కార్మిక మంత్రి కానీ నేడు మంత్రి నియోజకవర్గంలోనే సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను ఉద్యోగాల నుండి సింగరేణి అధికారులు తొలగించడం దారుణం అన్నారు.దీంతో కార్మికుల కుటుంబాలు వారిపై ఆధారపడి ఉన్న సుమారు ఒక వెయ్యి మంది గత 2నెలలుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి,కార్మికులందరినీ యధావిధిగా పాత పద్ధతిలో విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేనియెడల పోరాటాన్ని తీవ్ర రూపంలో ముందుకు తీసుకవెలతామని,అందుకు సింగరేణి అధికారులు,చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు సంకె రవి,జిల్లా కమిటీ సభ్యులు గోమాస ప్రకాష్,ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# మహాత్మా బసవేశ్వర జయంతి సంబరాలు

– పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి.




వికారాబాద్ లోకల్ గైడ్ :తెలంగాణ :వికారాబాద్ సోమవారం కలెక్టరెట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, మరియు సదాచారం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బసవన్న, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ మహోన్నత సందేశంతో సమాజానికి మార్గదర్శకత్వం వహించారని,ఆయన బోధనలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు.వారి ఆశయాలను ఆచరణలో పెట్టి, సమానత్వం, సౌభ్రాతృత్వం, సేవా భావంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా జడ్ పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మక్తల్ లో ఘనంగా బసవే శ్వర జయంతి వేడుకలు



నారాయణపేట ఏప్రిల్ 20లోకల్ గైడ్ ::సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త, కుల, వర్ణ,లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయ వాది శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి నీ సోమవారం దండులో ఘనంగా నిర్వహించారు .మక్తల్ లో గల శ్రీ బసవేశ్వర స్వామిని దర్శించుకుని దండు క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత, మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస హన్మంత్, కాంగ్రెస్ నాయకులు గణేష్, కట్ట సురేష్ గుప్తా,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై. జనార్దన్ రెడ్డి పూలమాలలు వేసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు.

# మెయిన్ స్ట్రీమ్ డ్రైన్ ను పరిశీలించిన చైర్ పర్సన్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని17వ వార్డు విద్యానగర్ ఏరియాలోని మెయిన్ స్ట్రీమ్ డ్రైన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి సోమవారం పరిశీలించారు.గతంలో కాలువ మునిగి అక్కడ ఉన్న ఇండ్లలోకి మురికి నీరు చేరి చాలా ఇబ్బందికి గురయ్యామని అక్కడి ప్రజలు తెలుపగా ముందస్తు జాగ్రత్తగా మున్సిపాలిటీ ఏఈ తో అక్కడికి వెళ్లి మెయిన్ స్ట్రీమ్ డ్రైన్ ను పరిశీలించి,వర్షాకాలం రాకముందే డ్రైన్ పనులను చెపట్టాలని,మున్సిపల్ చైర్ పర్సన్ సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్,మొగిలి,లక్ష్మమ్మ,సునీత,యూత్ నాయకులు లక్ష్మీకాంత్,మని తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లో ఉన్న గ్లెనెగల్స్ హాస్పిటల్ (ఫోర్టిస్ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌లో భాగం)

వరల్డ్ లివర్ డే

2026 సందర్భంగా రైడ్ ఫర్ ఏ కాజ్ పేరుతో బైక్ ర్యాలీని నిర్వహించింది.




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి)కాలేయ ఆరోగ్యం మరియు కాలేయ వ్యాధులను ముందుగానే గుర్తించడంపై అవగాహన పెంచడానికి ఏటా ఏప్రిల్ 19న నిర్వహించే వరల్డ్ లివర్ డే 2026 సందర్భంగా లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్ "రైడ్ ఫర్ ఎ కాస్‌అ నే థీమ్‌తో బైక్ ర్యాలీని చేపట్టింది. ఈ ఏడాది థీమ్ అయిన సాలిడ్ హ్యాబిట్స్, స్ట్రాంగ్ లివర్ సోలిడ్ హాబిట్ స్ట్రాంగ్ లివర్ ప్రాధాన్యతను వివరిస్తూ రోజువారీ జీవనశైలి అలవాట్లు కాలేయ వ్యాధులను ఎలా అరికడతాయనే అంశంపై ఈ ర్యాలీ దృష్టి సారించింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న బైక్ క్లబ్‌లు, ఉద్యోగులు మరియు ఆరోగ్య సిబ్బందితో సహా మొత్తం 500 మందికి పైగా బైకర్లు మరియు ఇతర వ్యక్తులు పాల్గొన్నారు. లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ కాలేయ వ్యాధి నిపుణులు, సర్జన్లు, నిర్వాహకుల సమక్షంలో హైదరాబాద్, సైఫాబాద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆర్.సంజయ్ కుమార్ ఈ ర్యాలీని జెండాఊపిప్రారంభించారు.లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్ నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ నగరం వెంబడి ఉన్న ప్రధాన రహదారులవెంట సాగి తిరిగి హాస్పిటల్‌కు చేరుకుంది. ఈ క్రమంలో దారి పొడవునా ప్రజలను విశేషంగా ఆకర్షించింది. బైక్ రైడర్లు కాలేయ ఆరోగ్యంపై సందేశాలు ఉన్న జెండాలను పట్టుకుని, హెల్మెట్లను ధరించి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్డు భద్రతతో పాటు సమతుల ఆహారం, రోజూ వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండటం మరియు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి కాలేయానికి మేలు చేసే అలవాట్లపై వీరు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్‌కు చెందిన లివర్ కేర్ బృందం కార్యక్రమంలో పాల్గొన్న వారితో మరియు బైకింగ్ కమ్యూనిటీతో మమేకమయ్యారు. కాలేయ ఆరోగ్యం కోసం వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ హెపటాలజిస్ట్ డాక్టర్ కావ్య హారిక దెందుకూరి, సీనియర్ హెచ్‌పీబీ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ తరుణ్ గట్టు, కన్సల్టెంట్ హెచ్‌పీబీ మరియు లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ మణికంటేశ్వర రావు, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ జి విక్టర్ వినోద్ బాబు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో పెరుగుతున్న కాలేయ వ్యాధులను అరికట్టడానికి క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం, సరైన సమయంలో చికిత్స పొందడం మరియు నిరంతరం అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని వీరందరూ కలిసి నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా గ్లెనెగల్స్ హాస్పిటల్స్ హైదరాబాద్ మరియు చెన్నై రీజినల్ సీఈఓ భరత్ కాంత్ రెడ్డి మాట్లాడుతూ.. "మనం ప్రతిరోజూ తీసుకునే నిర్ణయాలే మన దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పడానికి వరల్డ్ లివర్ డే ఒక నిదర్శనం. ప్రజలు కాలేయానికి మేలు చేసే అలవాట్లను అలవర్చుకునేలా చేయడం, సరైన సమయంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం, అందరూ ఆరోగ్యంగా ఉండేలా ఒకరికొకరు తోడ్పడటం వంటి చర్యల ద్వారా అవగాహనను ఆచరణలోకి తీసుకురావడానికి చెన్నై, హైదరాబాద్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్స్ కట్టుబడి ఉన్నాయి" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ భరత్ ఎం మాట్లాడుతూ... "ముదిరిపోయిన కాలేయ వ్యాధులు మనుషుల జీవితాలను ఎలా చిన్నాభిన్నం చేస్తాయో మేం ప్రతిరోజూ చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా పని చేసే వయసులో ఉన్న వారిలో కూడా ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ బైక్ ర్యాలీ ద్వారా హైదరాబాద్‌లోని యువత మరియు రైడింగ్ కమ్యూనిటీని కాలేయ ఆరోగ్యానికి అంబాసిడర్లుగా మార్చాలని మేం భావిస్తున్నాం. క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, సురక్షితమైన నిర్ణయాలు మరియు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వల్ల కాలేయాన్ని బలంగా ఉంచుకోవచ్చని, తద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని ప్రతి ఒక్కరికీ తెలియజేయడమే మా లక్ష్యం." అని వివరించారు.లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్ బిజినెస్ డెవలప్‌మెంట్ అండ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కూర మురళీధర్ మాట్లాడుతూ.. "హైదరాబాద్ బైకింగ్ కమ్యూనిటీ తమ రైడింగ్ పట్ల ఉన్న అభిరుచిని సామాజిక ప్రయోజనం కోసం ఉపయోగించి అద్భుతమైన ఉత్సాహాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించింది. ఇలాంటి అవేర్‌నెస్ రైడ్స్ కాలేయ ఆరోగ్యంపై సందేశాన్ని ప్రజలకు ఆకర్షణీయంగా, గుర్తుండిపోయే రీతిలో నేరుగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి సహాయపడతాయి." అని పేర్కొన్నారు.ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా "సాలిడ్ హ్యాబిట్స్, స్ట్రాంగ్ లివర్" అనే నినాదంతో కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ, మద్యపానాన్ని తగ్గించడం మరియు సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం వంటి స్థిరమైన జీవనశైలి మార్పులను అవలంబించాలని ప్రజలను కోరుతున్నారు. హెపటాలజీ, హెచ్‌పీబీ సర్జరీ, కాలేయ మార్పిడిలో హైదరాబాద్‌లోని ప్రముఖ కేంద్రాలలో ఒకటిగా ఉన్న లక్డీకాపూల్‌లోని గ్లెనెగల్స్ హాస్పిటల్, నివారణ పరీక్షల నుండి అత్యాధునిక శస్త్రచికిత్సలు మరియు కాలేయ మార్పిడి సేవల వరకు సమగ్రమైన చికిత్సను అందిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వారికి కాలేయ ఆరోగ్యంపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఊబకాయం, ఫ్యాటీ లివర్, మధుమేహం, వైరల్ హెపటైటిస్ మరియు మద్యపానం వల్ల వచ్చే కాలేయ వ్యాధుల వంటి ప్రమాదకర అంశాల గురించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ వ్యాప్తంగా ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు స్థానిక బైకింగ్ గ్రూపులు మరియు కమ్యూనిటీలతో కలిసి పనిచేయాలని హాస్పిటల్ ప్రణాళికలు వేస్తోంది.

# రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు.

– రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డి నియామకం. వికారాబాద్ లోకల్ గైడ్ :మీడియ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ రాంరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన లోకల్ గైడ్ దినపత్రిక జర్నలిస్ట్ లు ,స్టాఫ్, అడ్వటైజింగ్ సిబ్బంది.



రంగారెడ్డి జిల్ల( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా లోకల్ గైడ్ దినపత్రిక ఎడిటర్ చిలకమర్రి రామిరెడ్డి నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ని సోమవారం ప్రకటించింది. ఈ మేరకు సమాచార, ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర స్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీని ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ చేశారు. ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన అనంతరం రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని సోమవారం ప్రకటించారు. రెండేళ్ల పాటు కొనసాగే ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడెం మండలం ఎల్కగూడెం గ్రామానికి చెందిన లోకల్ గైడ్ దిన పత్రిక ఎడిటర్ చిలకమర్రి రాంరెడ్డికి అవకాశం దక్కింది. తనకు రంగారెడ్డి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా నియమితులు కావడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐ అండ్ పి ఆర్ కమీషనర్ ప్రియాంక, తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో సోమవారం అంబలి దాత పాత భాస్కర్ కుమారుడు పాత ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో సోమవారం అంబలి పంపిణీ చేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులకు నిరుపేదలకు కూలీలకు ఆటో డ్రైవర్లకు బాటసారులకు చిరు వ్యాపారస్తులకు సుమారు 500మందికి పైగా ఉచితంగా అంబలి పంపిణీ చేశారు.ప్రతిరోజు12గంటలకు అంబలి పంపిణీ చేయడం ద్వారా ప్రజలకు దాహాన్ని తీర్చే ప్రయత్నం చేస్తున్నామని సభ్యులు తెలిపారు.తీవ్రమైన ఎండలకు అంబలి అందిస్తున్న తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు పలువురు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సభ్యులు కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,గంట శ్రీనివాస్,భోగ శ్రీనివాస్,గరిగె రాజ్ కుమార్,నాగుల లింగయ్య,కందుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ మోహిద్ ప్రవర్తనపై వార్డు సభ్యుల ఫిర్యాదు.

- గ్రామసభ నిబంధనలు ఉల్లంఘించడం.
- మహిళా సర్పంచ్‌కు గౌరవం ఇవ్వకపోవడంపై వార్డు సభ్యుల పిర్యాదు.
- సమగ్ర విచారణ జరిపి చట్టపాలమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్.




లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండలం, మంబాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మోహిద్ ప్రవర్తన పై వార్డు సభ్యులు సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి ఫిర్యాదు చేశారు. ఈ నెల 17 వ తేదీన (శుక్రవారం) జరిగిన గ్రామ సభలో వివాదస్పదంగా ప్రవర్తించిన ఘటనపై గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పలువురు జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ...గ్రామ సభ సమావేశంలో సర్పంచ్ మద్దెల గట్టు భార్గవి అధ్యక్షత వహించినప్పటికీ, ఉప సర్పంచ్ మోహిద్ తన స్థానాన్ని మరిచి, సర్పంచ్ స్థానంలో తాను ప్రవర్తించి, వార్డు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా చేయకుండా, సర్పంచ్ ను మాట్లాడనివ్వకుండా తనే సమాధానాలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అంతే కాకుండా, వార్డు సభ్యులను అవమానపరిచి గ్రామ సభ సమావేశం నుండి నిష్క్రమించమని చెప్పడం బాధాకరం అన్నారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం, గ్రామ సభలను నిర్వహించడం, గ్రామ ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం సర్పంచ్ బాధ్యత.అదేవిధంగా సెక్షన్ 37 ప్రకారం ఉప సర్పంచ్ కు ఎలాంటి కారణం లేకుండా వార్డు సభ్యులను సభ నుండి బయటకు పంపించే అధికారం ఉప సర్పంచ్ కు లేదు.అయినప్పటికీ తన స్థాయిని మరిచి ప్రవర్తించడం అంటే ప్రజా ప్రతినిధుల హక్కులను కాలరాయడం అని అన్నారు.ముఖ్యంగా మహిళా సర్పంచ్ గౌరవానికి, సభా నిబంధనలకి గౌరవం ఇవ్వకపోవడం గురించి కూడా వార్డ్ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కాబట్టి ఉప సర్పంచ్ మోహిద్ ప్రవర్తనపై సమగ్ర విచారణ జరిపి,తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. అంతేకాక భవిష్యత్తులో గ్రామ సభ నిబంధనలు ఉల్లంఘించడం,ఉప సర్పంచ్ దురుసుగా ప్రవర్తించడం,మహిళా సర్పంచ్ హక్కులకు ఆటకం కలిగించడం వంటివి పునరావృతం కాకుండా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొబబ్బరు రమేష్ , టి నర్సింములు,ఎస్.రత్నమని, ఎం .చంద్రప్ప, జే. అనంత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర నీటి వనరుల వద్ద భద్రత కట్టుదిట్టం -- సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాలు

నీటి ప్రమాదాల నివారణకు పోలీసుల కఠిన చర్యలు ప్రారంభం

పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి -- సిద్దిపేట పోలీసుల అవగాహన కార్యక్రమాలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్20:ప్రమాదకర నీటి వనరుల వద్ద ప్రమాదాలను నివారించేందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధనా రష్మీ పెరుమాళ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. చెరువులు, కుంటలు, కాలువలు వంటి ప్రాంతాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు, డేంజర్ సూచికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బహిరంగ బావులు, లోతైన నీటి కుంటల వద్ద రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి 30 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.అదనంగా, ప్రజలకు ముఖ్యంగా పిల్లలు, యువతకు నీటి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రమాదకర నీటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, పిల్లలపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

ప్రజావాణిలో 163 అర్జీలు స్వీకరణ -- సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు:అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 20:సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడమే ప్రజావాణి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ తో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్లు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 163 అర్జీలు అందినట్లు తెలిపారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, తిరిగి అర్జీలు పెట్టుకునే పరిస్థితి రాకుండా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, ఏఓ రాజ్‌కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపి ముఖ్యమంత్రి పుట్టినరజు వేడుకలు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు76వ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆయన సమైక్య ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు హైదరాబాదును హైటెక్ సిటీ హబ్ గా మార్చి లక్షలాది మందికి తెలంగాణలో ఉపాధి అవకాశాలు కల్పించారని,ఆయన హయాంలోనే హైదరాబాదులో రింగ్ రోడ్డును ప్రవేశపెట్టాడని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహనీయులు అని అన్నారు.ఆయన ఒక విలక్షణ రాజకీయ నాయకుడిగా పేరొందాడని,ఆయన ఆలోచనలు భిన్నంగా ఉండేవి కంప్యూటర్ హబ్ మొదలైనప్పుడు రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసించేది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి రంగమే అని గుర్తించి దానికి అనుగుణంగా చక చక పావులు కదిపిన నాయకుడు అని,ఆయన వలన నేడు హైదరాబాద్ హైటెక్ సిటీగా ప్రపంచ పటంలో నిలవగలిగిందని,అదేవిధంగా తెలంగాణలో ఉన్న ఏకైక బొగ్గు సమస్త సిరుల మాగాణి సింగరేణి తల్లిని బిఐఎఫ్ఆర్ లోకి వెళ్లకుండా1263కోట్ల రూపాయలు కేంద్రం వద్ద అప్పుగా తీసుకువచ్చి సింగరేణిని కాపాడారని,నిరుద్యోగులకు పరుగు పందెం ద్వారా ఒక్క నయాపైసా లంచం లేకుండా 40వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది,సింగరేణి సంస్థ లాభాల బాటలో నడుస్తే10శాతం వాటా ఇస్తానని చెప్పి కార్మికులకు10శాతం లాభాల వాటా ఇచ్చారని,అంతేకాకుండా తెలంగాణలో అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి మణిరామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు టి మణిరాం సింగ్,గద్దెల నారాయణ,మల్లయ్య,గజ్జె దుర్గయ్య,అలువాల కుమార్,ఎస్ కె అస్గర్ బాషా,మాసాడి గోపాల్,బి సత్యనారాయణ,ఆర్ గంగాధర్ గౌడ్,బి కుమార్,ఎం రాజయ్య,పుల్లూరి పోశం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల హాస్టళ్లలో వసతుల పరిశీలన -- జిల్లా వ్యాప్తంగా నోడల్ అధికారుల తనిఖీలు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 20: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గురుకుల మరియు సంక్షేమ హాస్టళ్లలో వసతులపై నోడల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం, నివాస సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు.హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల ప్రకారం హాస్టళ్ల నిర్వహణ ఉండాలని నోడల్ అధికారులు తెలిపారు.

## గోవుల సంరక్షణ అందరి బాధ్యత



తొర్రూరు(లోకల్ గైడ్ )గోవుల సంరక్షణ అందరి బాధ్యతగా మారాలని వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని వేణుగోపాలస్వామి గోశాల కు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ తొర్రూరు అధ్యక్షులు బిజ్జాల వెంకటరమణ ఆధ్వర్యంలో రూ.1 లక్ష విరాళంగా అందించారు. గోశాల అవసరాల నిమిత్తం ట్రాక్టర్ కొనుగోలుకై సదరు మొత్తాన్ని వినియోగించనున్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని గోశాలలో రూ.1 లక్ష విరాళాన్ని వెంకటరమణ గోశాల అధ్యక్షుడు దారం కుమారస్వామికి అందజేశారు. గోశాల నిర్వాహకులు దాత వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు.  ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ గోవుల సంరక్షణకు పాటుపడుతున్న స్థానిక గోశాలకు తోడ్పాటు అందించాలనే సంకల్పంతో ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.ప్రకృతిలోని చెట్టూ చేమా, రాయీ రప్పు, పక్షులు, జంతువులు, మనకు అన్నీ పూజనీయాలే కానీ అగ్రస్థానం మాత్రం గోవుదేనన్నారు. సర్వ దేవతా స్వరూపమే గోవు అని,  33 కోట్ల దేవతలకు నిలయం గోవు శరీరం అన్నది మన నమ్మకమన్నారు. ప్రతి ఒక్కరూ గోవులను పూజించి గోమాత ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని అనుసరించాలని, గోమాతను పూజించాలని కోరారు. గో సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఐపీసీ ప్రొద్దుటూరు గౌరీశంకర్ , వీడీజీ రామ ఉపేందర్, జెడ్ సీ 3 శ్రవణ్ కుమార్, వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ కృష్ణమూర్తి, కోశాధికారి కొండ్లె చంద్రయ్య, గోశాల ప్రధాన కార్యదర్శి నాల కృష్ణమూర్తి, కోశాధికారి ధార నాగ శివప్రసాద్, అశోక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కే నాగేంద్ర చారి, పి. వెంకటేశ్వర్లు, పి. రుద్రదేవ్, డి. ప్రభావతి, టీ. కరుణ శ్రీ, ఎన్. అనసూయ లు పాల్గొన్నారు.

## కులగణన జాబితాలో గంగపుత్రుల పేరు లేకపోవడం శోచనీయం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు వంగల చక్రపాణి,కార్యదర్శి దామెర విజయ్,మాజీ అధ్యక్షుడు బాసబోయిన పోతరాజులు ఆవేదన వ్యక్తం చేశారు.బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బిసి ఎ  జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్ లో అధికారికంగా ఉన్నప్పటికీ కులగణనలో లేకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్ర ప్రదేశ్ లో ఉండే అగ్నికుల క్షత్రియ అనే జాబితాలో గంగపుత్రులను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు.ఈ విషయంలో సిఎం రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్,బిసి ఫిషరీస్ కోపరేటివ్ చైర్మన్ మెట్టు సాయికుమార్ లు స్పందించి తమ సంఘాన్ని గులగణన జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని కోరారు.లేనిపక్షంలో గంగపుత్ర కులస్తులందరం రాష్ట్రవ్యాప్తంగా ఏకమై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దామెర సదానందం,ప్రధాన కార్యదర్శి మాదరబోయిన మల్లేష్,కోశాధికారి పెద్దపల్లి రామస్వామి,మాజీ ఉపాధ్యక్షుడు బాసబోయిన యుగేందర్,కార్యవర్గ సభ్యులు జీదుల రాములు,మాదరపోయిన గోపాల్,ముద్రగడ వెంకటి,పెద్దపల్లి మల్లయ్య,గరిగె రాజ్ కుమార్,రాసకట్ల శంకర్,జీదుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి గ్రామంలో ఘనంగా 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం

### ముఖ్య అతిథిగా మడిపల్లి  గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం



తొర్రూర్ (లోకల్ గైడ్ )మడిపల్లి గ్రామ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామస్తుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నుండి వచ్చే పోషక పదార్థాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని సర్పంచ్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇస్తూ,వారి ఆరోగ్య సంరక్షణలో బాధ్యత వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి. అరుణమ్మ,ఎన్ ఉమాదేవి, డి. సుశీల, ఉదయశ్రీ,సుజాత,ఆశా కార్యకర్తలు ఉమ, ఉపేంద్ర, ఆయాలు సరిత, సామిలక్ష్మి మరియు సమ్మక్క పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



పాలకుర్తి (లోకల్ గైడ్ )పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు  యశస్విని రెడ్డి, లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి మరియు కొడకండ్ల మండలాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక నాయకులు, అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24,02,784/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే  అందజేశారు. అలాగే కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ రెండు మండలాలను కలిపి మొత్తం 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800/- మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి  మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వంటశాలలపై ఆకస్మిక తనిఖీ... నాసిరకం ఆహారంపై కలెక్టర్ ఆగ్రహం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 20:సోమవారం హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వంట గదులు, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, తరగతి గదులు, వరండాలు మరియు పాఠశాల ప్రాంగణంలోని పరిశుభ్రతను పరిశీలించారు.జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్‌ను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వెల్ఫేర్ వీక్‌లో జిల్లావ్యాప్తంగా అన్ని గురుకుల మరియు సంక్షేమ విద్యాసంస్థల్లో సమగ్ర శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. నోడల్ అధికారులను నియమించి అన్ని విద్యాసంస్థలను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.పరిశీలనలో భాగంగా వంటశాలలో ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్, నాణ్యతలేని వంటపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం ఆహారం వండాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట సిబ్బందికి కఠినంగా సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లను నోడల్ అధికారులు సందర్శించి వసతులపై నివేదికలు సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, ప్రిన్సిపల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా నుండి వేరుపడి'కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం' ఆవిర్భావం



కరీంనగర్ ఎప్రిల్ 20(లోకల్ గైడ్):-తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్లు ఇప్పటికీ పాత 9 జిల్లాల పరిధిలోనే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి విడిపోయి, నూతనంగా 'కరీంనగర్ జిల్లా ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం జిల్లా యూనియన్' ఏర్పాటు కావడం ఒక చారిత్రక పరిణామం.గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 55 మండలాలు, 707 ప్రాథమిక సహకార సంఘాలు గా ఉండేవి. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన కరీంనగర్ జిల్లా యూనియన్ పరిధిలోకి 16 మండలాలు, 243 గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు వచ్చాయి. ఏప్రిల్ 20, సోమవారం రోజున రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సహకార ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్  డాక్టర్ బీ సుబ్బారాయుడు చేతుల మీదుగా హైదరాబాద్ లో నూతన కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ పత్రాన్ని అధికారికంగా స్వీకరించిన జిల్లా యూనియన్ అడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ తో పాటు డైరెక్టర్లు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, దానే ఓదెలు కురుమ, కాల్వ సురేష్ యాదవ్, చిగుర్ల శ్రీనివాస్ కురుమ, అగిత రవీందర్ కురుమ, ముక్కెర సదానందం యాదవ్, దాడి ఆంజనేయులు యాదవ్, దాడి సదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.?అలాగే కరీంనగర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్. లింగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, యూనియన్ కార్యాలయ సిబ్బంది ఎం.డి. పాషా, నూక ప్రశాంత్ తదితర అధికారులు ఈ ప్రక్రియలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ హడక్ కమిటీ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ మాట్లాడుతూనూతన జిల్లా యూనియన్ ఏర్పాటుతో గొర్రెల పెంపకందారులకు మరింత చేరువగా సేవలు అందుతాయని, పాలన పరంగా ఇబ్బందులు తొలగి సంఘాలు మరింత బలోపేతం అవుతాయని మల్లేశం యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## దుబ్బాకలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహించిన నాయకులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 20:దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదల ఇళ్ల కల సాకారం అవుతోందని తెలిపారు. గృహ యజమానులను అభినందిస్తూ, మరింత మంది లబ్ధిదారులు ఈ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి, మట్ట కిషన్ రెడ్డి, చిట్యాల ధనుంజయ, చీకోడ్ సర్పంచ్ నరేష్, సాయి తేజ గౌడ్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 20(లోకల్ గైడ్ న్యూస్):హసన్ పర్తి మండలం, సీతం పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను స్థానిక శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయటానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. మొదటి విడతలో మంజూరైన  ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు పూర్తిచేసి, ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు.

## నూతన పరిజ్ఞానంతో ఊపిరితిత్తుల వ్యాధి నివారణ యశోద ఆసుపత్రి డాక్టర్ నాగార్జున మాటూరి.....వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్(లోకల్ గైడ్ న్యూస్):పలమనాలజీ వైద్య విధానంలో నూతన మార్పులు, పల్మనాలజీ వైద్య సేవలు పొందాలంటే దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలలో మాత్రమే వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అలాంటి సందర్భంలో తెలంగాణలో మొట్టమొదటిసారి వరంగల్ జిల్లాలోని పల్మనాలజీ వైద్య సేవలు నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి యాజమాన్యం హైదరాబాద్, వివిధ రాష్ట్రాల నుండి పల్మనాల దృష్టిలో ప్రతిభ కనబరిచిన వైద్య బృందం  వరంగల్ వైద్య బృందానికి అందుబాటులోకి తీసుకొచ్చిందని డాక్టర్ నాగార్జున మాటూరి తెలిపారు.హంటర్ రోడ్డు లోని కోడెం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడిన వైద్య పరికరాల ఎక్స్పో ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాటూరి మాట్లాడుతూ మానవ శరీరంలోని ఉండి కాలేయము మూత్రపిండాలు వంటి వ్యాధుల బారిన పడిన రోగులకు నూతన పరిజ్ఞానంతో రూపొందించబడిన అత్యాధునిక యంత్రాలను వైద్యులకు అవగాహన కల్పిస్తూ అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వెంటిలేటర్ చికిత్స అందించే క్రమంలో ప్రస్తుత విధానాలను అనుసరిస్తున్న వైద్యులకు ఉన్నతశ్రేణి పరికరాలను అమర్చి వైద్యాన్ని సులువుగా అందించే కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గడచిన పది సంవత్సరాల కాలంలో ఎక్కువ శాతం ఊపిరితిత్తుల వ్యాధి రోగుల సంఖ్య  ఎక్కువగా పెరిగిందని అదే క్రమంలో కోవిడ్ ముందు కోవిడ్ కు తర్వాత రెండు రూపాంతరాలుగా ఊపిరితిత్తుల పనితీరులో ఎన్నో మార్పులు సంభవించాయని అన్నారు. దీనికి కారణం జనాభా పెరగడం, కాలుష్యం విస్తరించడం వల్ల రోగుల సంఖ్య అధికమైందని దానికి భిన్నంగా ప్రజల లైఫ్ స్టైల్ లో ఎన్నో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. చెడలవాట్లు, మత్తు పానీయాలు తీసుకోవడం వల్ల ఊపిరితిత్తుల పనితీరు పూర్తిస్థాయిలో క్షీణించడం తద్వారా రోగుల సంఖ్య పెరిగిపోయింది అన్నారు. ఐ ఎల్ డి సి ఓ పి డి వంటి రోగాల బారిన పడి ఎంతో మంది చనిపోతున్నట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో శరీర అవయవాల పనితీరును మెరుగుపరిచే విధానాన్ని అవలంబించి నూతన పరిజ్ఞానంతో రూపొందించబడిన వైద్య పరికరాలను వివిధ కంపెనీలు రూపొందించాయని ఆయన తెలిపారు. ఉదాహరణకు క్యాన్సర్ వస్తే ప్రాణానికి ముప్పు అని అనుకునే పరిస్థితుల్లో రోగిణి క్యన్సర్ భారీ నుండి కాపాడే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ టెక్నాలజీ వాడుతున్నట్టు తెలిపారు. అంతేకాకుండా లంగ్స్ కు సంబంధించి హెల్త్ కేర్ పరిజ్ఞానంతో సూక్ష్మ తరహా బ్యాక్టీరియాను కనిపెట్టవచ్చన్నారు. 8 మిల్లీమీటర్ల పరిణామములో ఉన్న అతి చిన్న సూక్ష్మ తీరియను నిర్ధారించి సరైన పరీక్షలను నిర్వహించే పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఈ సదస్సులో వివరించారు. ఐఎండిస్, సి ఓ పి డి వంటి వాటికి కొత్త టెక్నాలజీ రూపొందించబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్ పలమనాలజీ కన్సల్టెంట్, ఐ సి ఓ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం15వ వార్డు టేకులబస్తిలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చింతల వసంత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతు అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే ఆహారం పదార్థాలలో ఎంతో విలువైన పోషక ఆహార పదార్థాలు ఉంటాయని తెలిపారు.చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపి పోషకాహార పదార్థాలు పొందేలా తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా పోషక ఆహారం గురించి తల్లులకు,పిల్లలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా కౌన్సిలర్ ఆధ్వర్యంలో పిల్లలకు డాక్టర్ శిరీష,ఎఎన్ఎం సరిత లు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ప్రభావతి,టీచర్ ఎ పద్మ,ఆయా కమల అంగన్వాడి కేంద్ర పరిధిలోని తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## గాలిలో ఎగురుతున్న విమానం కలిగిన సాంకేతిక సమస్య

శంషాబాద్, ఏప్రిల్ 20; ( లోకల్ గైడ్); విమానాల్లో తరచూ సాంకేతిక సమస్యలు ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా సోమవారం మరో ఘటన వెలుగు చూసింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుంచి హుబ్లీ వెళ్లాల్సిన 91 గాలిలో ఎగురుతుండగా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఇంత పైలెట్లు అప్పుడప్పుడు ఏటీసీ ఆదేశాలతో హుబ్లీలో విమానాన్ని దింపేందుకు ప్రయత్నించగా అక్కడ వాతావరణం కూడా అనుకూలించలేదు. వెంటనే పైలెట్లు బెంగళూరు కెంపెగౌడ విమానాశ్రయానికి దారి మళ్ళించారు. ఇక్కడ సురక్షితంగా అభిమానం దిగడం జరిగింది. కాగా హుబ్లీ వెళ్లాల్సిన ప్రయాణికులు బెంగళూరులో దిగడంతో కొంత ఆందోళనకు గురయ్యారు. ఎయిర్ పోర్ట్ సిబ్బంది , అధికార వర్గాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో కొంత ఊపిరి

## బసవేశ్వరుని బోధనలు అనుసరణీయం

కలెక్టర్ ప్రతీక్ జైన్



నారాయణపేట ఏప్రిల్ 20( లోకల్ గైడ్);:కుల, మత, లింగ భేదాలను తీవ్రంగా వ్యతిరేకించి సమాజంలో స్త్రీలకు సమాన హక్కులు ఉండాలని నినదిం చిన బసవేశ్వరుని బోధనలు అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.విశ్వగురు బసవేశ్వరుని జయంతినిపురస్కరించుకొని సోమవారం ప్రజావాణి హాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అధికారులు, వీరశైవ సంఘం నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం ద్వారా కర్ణాటకకు చెందిన బసవన్న జీవితాన్ని తెలుగులో ప్రసిద్ధి చేశారన్నారు. బసవన్న తన వచన సాహిత్యంతో ప్రజలందరిని కులమతాలకతీతంగా ఏకం చేశారన్నారు. ఆయన బోధనలలోని సమదృష్టి ఎందరినో ఆకర్షించిందని, సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేదని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో. అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,బి.సి.వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, పలువురు జిల్లా అధికారు లు, వీరశైవ సంఘం నేతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి మొక్కలను సిద్ధంగా ఉంచాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్.




నారాయణపేట ఏప్రిల్ 20:( లోకల్ గైడ్);జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మొక్కల పెంపకం లక్ష్యాలపై జిల్లా స్థాయి పర్యవేక్షణ సమన్వయ కమిటీ సమావేశం, అలాగే చిత్తడి నేలలు డీమ్డ్ ఫారెస్ట్ల పై సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 12 లక్షల 71 వేల మొక్కలు నాటడం లక్ష్యం గా ఉందని, శాఖల వారీగా ఎవరెవరికి ఎంత టార్గెట్ ఉందో వాటిని చేరుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో నాటేందుకు పొడవాటి మొక్కలు, పూల మొక్కలు, మల్బరీ మొక్కలు, పండ్ల మొక్కలను నిల్వ చేసుకోవాలన్నారు. అన్ని శాఖలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు వెట్ ల్యాండ్ డీమ్డ్ ఫారెస్ట్ అంశం పై కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం 375 చెరువుల సర్వే చేసి వాటికి సరిహద్దులు నిర్ణయించాలని తెలిపారు. రెవెన్యూ, నీటి పారుదల, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో చెరువుల సరిహద్దులను సూచించాలన్నారు. శిఖం భూములు, పట్టా భూముల వివరాలను నమోదు చేయాలన్నారు. వారం రోజుల్లో మళ్ళీ సమావేశం ఏర్పాటు చేసుకుందాం అని, అంతలోపు ఎన్ని చెరువులకు సరి హద్దులు చేస్తారో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, అటవీ శాఖ అధికారి సత్య నారాయణ, నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ, అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నారాయణపేట ఏప్రిల్ 20:(లోకల్ గైడ్)మాగనూరు మండలంలోని కోల్పూర్, అడవి సత్యవార్, వర్కురు గ్రామాలలో మంత్రి శ్రీహరి ఆదేశాలతో పై ఎ సి ఎస్ వారి కొనుగోలు కేంద్రాలను సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సి ఈ ఓ గోవర్ధన్ రెడ్డి, కొల్పూరు సర్పంచ్ ముద్రములు, అడవి సత్యవార్ సర్పంచ్ శ్రీమతి. ఆనందమ్మ, వడ్వాటు సర్పంచ్ రవీందర్, వర్కూర్ సర్పంచ్ లక్ష్మప్ప , వివిధ గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు రైతులు మక్తల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం, నరసింహారెడ్డి, శివరామరెడ్డి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ భవన్‌స్థలాన్ని కాపాడాలని వినతి.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అంబేడ్కర్ ఫంక్షన్ హాలు స్థలం ఆక్రమించి అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకొని,తక్షణమే ఖాళీ చేయించాలని పట్టణ దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు.ఈ మేరకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలుగా అసంపూర్తిగా మధ్యలోనే నిలిచిపోయిన అంబెడ్కర్ ఫంక్షన్ హాల్ ను పూర్తి చేయాలని కోరారు.దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్,ప్రధాన కార్యదర్శిరత్నం ఐలయ్య,పట్టణ కోశాధికారి గొడిసెల శ్రీహరి,గౌరవ సలహాదారులు కామెర దుర్గయ్య,ముఖ్య సలహాదారులు దాసరి భానయ్య,బొంకురి రామచందర్,పట్టణ ఉపాధ్యక్షులు సుంకిత సమ్మయ్య,కుష్ణపల్లి రాజలింగు,బందెల మురళి,చంద్ర మొగిలి,పట్టణ కార్యదర్శులు పైడిమల్ల చంద్ర శేఖర్,నాతరి కిరణ్,గజ్జల రాంనాథ్,గౌరవ సభ్యులు అంగూరి సుభాష్,ఎలుక ఆకాష్,పట్టి నవీన్,మద్దెల మహేష్తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు విగ్రహానికి జిల్లా అధికారులు ఘన నివాళి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్ 20:శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల బైపాస్ చౌరస్తాలో గల బసవేశ్వర విగ్రహానికి జిల్లా కలెక్టర్ కే. హైమావతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బసవేశ్వరుల సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సయ్యద్ రఫీ, వివిధ కుల సంఘాల నాయకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 20 (లోకల్ గైడ్ ప్రతినిధి )ఉద్యమకారుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జననేతకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడగా, నాయకుడిపై ఉన్న అభిమానాన్ని అందరూ వ్యక్తపరిచారు దేవుని ఆశీస్సులతో, తల్లిదండ్రుల దీవెనలతో.మీ కలలు, కోరికలు నెరవేరాలని కోరుకుంటూజన్మదిన శుభాకాంక్షలు ఆయన అభిమానులు తెలిపారుకోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు మీకు నిండు నూరేళ్ల ఇవ్వాలని కోరుకుంటూ... పుట్టిన రోజు నా ప్రపంచాన్ని ప్రకాశవంతం చేసిన వ్యక్తికి, పుట్టినరోజు శుభాకాంక్షలు మీతో ఉన్న ప్రతి రోజు ఒక ఆశీర్వాదం అని శుభాకాంక్షలు తెలియజేశారు వారి తమ్ముడు సాయి తెలిపారు.జాలిగం రాకేష్ ఉద్యమకారులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలకు అభిమానులకు స్నేహితులకు బంధుమిత్రులకు ఆఫీసు సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు

## నూతన ఎస్సైగా పి సుబ్బారావు బాధ్యతలు స్వీకారం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ కుమురం భీం జిల్లా తిర్యాణి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.మంచిర్యాల జిల్లా చెన్నూరు నుండి బదిలీపై తిర్యాని కి వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్ఐ కోరారు.ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని,నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లాల్ సింగ్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి,మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఆధ్యాత్మికంగా వానరాశి జగన్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం జర్నలిస్టు ఽ చెస్ మాస్టర్ వానరాశి జగన్ దంపతులు తమ వివాహ వార్షికోత్సవాన్ని యాదగిరిగుట్టలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమై వేదమంత్రాల నడుమ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది. పూజలో భాగంగా గణపతి పూజ, కలశ స్థాపన, స్వామి వారి కథా పారాయణం వంటి కార్యక్రమాలు భక్తి పరవశంతో సాగాయి. కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని దంపతులకు శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం దంపతులు యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. స్వామివారి సన్నిధిలో కుటుంబ సుఖశాంతి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా పలువురు మిత్రులు, ఆత్మీయులు వానరాశి జగన్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.జర్నలిజం మరియు చెస్ రంగాల్లో గుర్తింపు పొందిన ఈ దంపతులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## కోహెడలో ఐకెపి సెంటర్ తనిఖీ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరగాలి -- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ) ఏప్రిల్20:కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలోని ఐకెపి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ కే. హైమావతి సందర్శించి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సెంటర్‌లో గన్ని బ్యాగులు, తేమ శాతం కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్లు, టార్పాలిన్ షీట్లు, తాగునీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.తేమశాతం పరీక్షించి ప్రమాణాలకు చేరుకున్న వెంటనే ధాన్యాన్ని లోడ్ చేయాలని సూచించారు. రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. లారీల కొరత ఉందని రైతులు తెలియజేయగా, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని సరిపడినన్ని వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## అడవి బిడ్డల ఆచారం ఆనందాల హరివిల్లు గోగులపూడిలో ఘనంగా మామిడికాయ పండుగ

ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ పిఓ రాహుల్




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ప్రకృతిని ఆరాధించడం, సంప్రదాయాలను ప్రాణప్రదంగా కాపాడుకోవడం ఆదివాసీల ప్రత్యేకత. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గోగులపూడి గ్రామంలో సోమవారం నాడు ఆదిమ తెగకు చెందిన కొండరెడ్ల సాంప్రదాయ పండుగ మామిడికాయ పండుగ అత్యంత వైభవంగా జరిగింది. కనుమరుగవుతున్న అటవీ సంస్కృతికి అద్దం పడుతూ, డప్పు



చప్పుళ్లు, కొండరెడ్ల నృత్యాల మధ్య గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ?ఈ వేడుకలకు భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామానికి చేరుకున్న పీఓకు కొండరెడ్లు తమ సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. గిరిజన ఆచారాల పట్ల ఆసక్తి కనబరిచిన పీఓ, కొండరెడ్ల జీవనశైలిని, వారి నమ్మకాలను అడిగి తెలుసుకున్నారు. పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది పీఓ రాహుల్ చేసిన నృత్యం. ఆదివాసీల డప్పుల దరువుకు అనుగుణంగా, కొండరెడ్లతో కలిసి ఆయన ఉత్సాహంగా నృత్యం చేశారు. ఒక ఉన్నతాధికారి తమతో కలిసి అడుగులు వేయడంతో గిరిజనులు ఆనందంతో పులకించిపోయారు. సంప్రదాయాలను గౌరవించడం ద్వారానే వాటిని సజీవంగా ఉంచగలమని ఈ సందర్భంగా పీఓ పేర్కొన్నారు. ?కొండరెడ్ల ఆచారం ప్రకారం అడవిలో లభించే మామిడికాయలను ఇష్టదైవానికి పూజలు నిర్వహించిన తర్వాతే వారు ఆరగిస్తారు. ఈ పండుగ ప్రకృతి పట్ల వారికి ఉన్న కృతజ్ఞతా భావాన్ని చాటి చెబుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఓ డేవిడ్ రాజు, కావడి గుండ్ల సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి మోతిలాల్, ఆదివాసీ కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి, గురుగుంట్ల బాబు రెడ్డి, పెద్దకాపు గొల్ల పొతిరెడ్డి, పిన్నపెద్ద జి.గంగిరెడ్డి, వెజ్జుడు కె. సోమిరెడ్డి, లంకె జి. మంగిరెడ్డి, ఉమ్మల దుర్గారెడ్డి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివాసీల ఆచారాలు మట్టి మణుల వంటివి. ఆధునిక కాలంలోనూ తమ పూర్వీకుల పద్ధతులను వీడకుండా వారు జరుపుకుంటున్న ఇలాంటి పండుగలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు.

## చెరువులను సంరక్షించి నీటి వనరుల కాపాడాలి-- కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ తెలంగాణ)ఏప్రిల్ 20:సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా వెట్ ల్యాండ్ మేనేజ్మెంట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు వెట్ ల్యాండ్స్ సంరక్షణ చర్యలను పటిష్ఠంగా అమలు చేయాలని సూచించారు.జిల్లాలోని చెరువుల విస్తీర్ణాన్ని గ్రామాల వారీగా రికార్డులు పరిశీలించి మ్యాపింగ్ చేయాలని సర్వే అధికారులకు ఆదేశించారు. చెరువుల లోతు, వర్షపాతం, నీటి నాణ్యత, భూసమాచారం, చేపల పెంపకం సామర్థ్యం వంటి వివరాలను సమగ్రంగా సేకరించాలని తెలిపారు.అటవీ, ఇరిగేషన్, మత్స్య శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి చెరువులను సంరక్షించి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. నీటి వనరులను కాపాడడం సామాజిక బాధ్యతగా భావించాలని, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్, ఇరిగేషన్, సర్వే, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మన ఆహారమే మన ఆరోగ్యం



మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద, పాటించే అలవాట్ల మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఆహారాన్ని ఆకలి తీర్చుకోవటానికి, కడుపు నింపుకోవటానికి మాత్రమే కాదు- ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని తీసుకోవాలి. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తినాలి. ఆరోగ్యంగా ఉంటేనే అన్నీ బాగుంటాయి. ఆరోగ్యకరమైన జీవితం కోసం పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. సరైన ఆహారం అంటే ఆరు రుచులున్న ఆహారం. అంటే దాంట్లో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, ఒగరు ఉండాలి. మనం తినే సహజమైన ఆహారంలో పచ్చడి, కారం, పప్పు దినుసులు, రసం, మజ్జిగ, ఉండాలి. వాటి వల్ల శరీరంలో ప్రతి అవయవ వ్యవస్థలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎలాగంటే సరైన సమయంలో సముపాళ్లలో తయారుచేసుకుని ప్రశాంతంగా కూర్చొని ఆహారం తినాలి. సరిపడా నీరు తాగాలి. రోజులో కనీసంగా ఆరేడు గంటలైనా నిద్రపోవాలి. స్నేహితులతో కలిసి మెలిసి ఆనందాన్ని, బాధను పంచుకోవాలి. పెద్దలను గౌరవించాలి. తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది.

## పౌష్టికాహారం ముఖ్యం

పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, నట్స్? వంటివి ఆహారంలో చేర్చుకుంటే ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు లభిస్తాయి. సీజనల్‌గా దొరికే పండ్లు, ఆకుకూరలు తప్పనిసరిగా ఎంతోకొంత మోతాదులో తినాలి. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సకాలంలో పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి భోజనంలో తేలికగా జీర్ణమయ్యేలా సొరకాయ, బీరకాయ, దోసకాయ వంటి కూరగాయలతో చేసిన వంటకాలు తీసుకోవడం మంచిది. పన్నీర్, చిక్కుళ్ళు, బీన్స్, నానబెట్టిన బాదం వంటి వాటిలో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. భోజనానికి అరగంట ముందు, ఆ తర్వాత గోరువెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, తీపి పానీయాలు, మసాలా పదార్థాలను తీసుకోవటం బాగా తగ్గించాలి. నానబెట్టిన బాదం, జీడిపప్పు, తేనెతో చేసిన క్యారెట్ జ్యూస్‌లు ఆరోగ్యానికి చాలా మంచివి. అన్నం, నీళ్లు, పప్పు, కూర, పాలు, పెరుగు, చక్కర, బెల్లం..ఇలా మన దైనందిన ఆహారంలో భాగమయ్యేలా చూసుకోవాలి. మామిడిలో ఉన్నట్టే బొప్పాయిలోనూ విటమిన్?-ఏ ఉంటుంది. పైగా ఇది ఏడాదంతా దొరుకుతుంది. బాగా పాలిష్ పట్టిన తెల్ల బియ్యం కన్నా దంపుడు బియ్యం మంచివి. ఆకుకూరలు, మొలకెత్తిన ధాన్యాలు.. ఇవన్నీ మంచి పోషకాలనిచ్చేవే. నూనెల నుంచి వచ్చే పోషకాలు, శక్తి-క్యాలరీలు కూడా మన శరీరానికి అవసరం. తినే ఆహారంలో మనకు లభించే క్యాలరీల్లో కనీసం 20 శాతం నూనెల నుంచి రావటం ఎంతైనా అవసరం. నూనెల నుంచి శరీరానికి అత్యవసరమైన కొవ్వు ఆమ్లాలు (ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్) కొన్ని లభిస్తాయి. శరీరంలో కొన్ని జీవక్రియలు సజావుగా జరగాలంటే కొవ్వు తప్పనిసరి. ఎ, బి, ఇ, కె విటమిన్లు కేవలం కొవ్వులో మాత్రమే కరుగుతాయి. శరీరానికి అన్ని పోషకాలూ అవసరం, కానీ వాటిని మితంగా, సమతులంగా తీసుకోవటం మంచిది. ఆపిల్ తొక్కలోనే పోషకాలు ఎక్కువ. లోపల ఉండేదంతా వట్టి పిండి పదార్థమే. పిండిపదార్థం మనం తినే వరి అన్నం వంటి వాటి నుంచి దండిగానే లభిస్తుంది.

## జీర్ణక్రియ మెరుగుదలకు నీరు దోహదం

మన శరీరానికి నీటి అవసరం కేవలం మనం తాగే నీటి రూపంలోనే కాదు; పండ్లు, కూరగాయలు, అన్నం, చారు, మజ్జిగ.. ఇలా అన్నింటి ద్వారా తీరుతుంది. ఇవికాక రోజు మొత్తమ్మీద 2 నుంచి 2.5 లీటర్ల నీరు తాగితే చాలు. అంతకంటే ఎక్కువ తాగితే శరీరంలోని స్రావాలన్నీ పల్చబడిపోయి వాటి పనిసామర్థ్యం బాగా తగ్గిపోతుంది. ఇలా ఎక్కువగా తాగటం వల్ల జీర్ణ ప్రక్రియ వెనకబడుతుంది. ఒక్కసారే నీళ్లు ఎక్కువగా తాగేస్తే ఎంజైములు వంటివి అన్నీ పల్చబడి, వాటి సామర్థ్యం తగ్గిపోతుంది. ఆహారం తినేటప్పుడు మధ్య మధ్యలో కాకుండా మొత్తం తినటం పూర్తయిన తర్వాత తాగాలి. ఒక్కసారే ఎక్కువగా తాగటం కాకుండా రోజంతా వివిధ సందర్భాల్లో తాగుతుండటం ముఖ్యం.

## ఎండల నుంచి ఉపశమనం ఇలా...

ఎండాకాలంలో మన శరీరం ఎక్కువగా నీరసం, అలసట, డీహైడ్రేషన్ వంటి సమస్యలకు గురవుతుంది. అధిక ఉష్ణోగ్రతలతో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత కలగడం సాధారణమే. అందుకే ఈ కాలంలో సరైన ఆహారం తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

## డీహైడ్రేషన్ లేకుండా చేసే పండ్లు

పుచ్చకాయ, ఖర్బూజ, మామిడి, ద్రాక్ష వంటి పండ్లు శరీరానికి తక్షణ శక్తిని అందించడమే కాకుండా, నీటి లోపాన్ని భర్తీ చేస్తాయి. ముఖ్యంగా పుచ్చకాయలో 90 శాతం పైగా నీరు ఉంటుంది. ఇది డీహైడ్రేషన్‌ను నివారించడంలో ఎంతో సహాయపడుతుంది. ఈ పండ్లు శరీరాన్ని చల్లబరుస్తూ, జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తాయి. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం చాలా మంచిది. ఈకాలంలో దొరికే మామిడి కాయలు, పండ్లు తినడం ద్వారా శరీరానికి అదనపు శక్తి వస్తుంది.

## ప్రోబయోటిక్స్‌తో జీర్ణక్రియ మెరుగుదల

ఎండాకాలంలో పెరుగు తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం లభిస్తుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. మధ్యాహ్న భోజనంతో పాటు ఒక గ్లాస్ మజ్జిగ తీసుకోవడం వల్ల వేడి ప్రభావం తగ్గుతుంది.

## ఎనర్జీ డ్రింక్ కొబ్బరినీళ్లు

కొబ్బరి నీళ్లు సహజమైన ఎనర్జీ డ్రింక్. కొబ్బరి నీటిలో పొటాషియం, సోడియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్‌ను అందిస్తాయి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రోజుకు ఒకసారి కొబ్బరి నీరు తాగడం వల్ల అలసట తగ్గి, శరీరం తాజాగా ఉంటుంది.

## శరీరాన్ని చల్లబర్చే కీరదోస, ఆకుకూరలు

కీరదోసలో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో పాటు, తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది శరీరాన్ని చల్లబరచడంలో సహాయపడుతుంది. ఆకుకూరలు కూడా విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉండటం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని సలాడ్ రూపంలో తీసుకోవడం ఉత్తమం. ఇవి తేలికగా జీర్ణమవుతూ, పోషకాలను అందిస్తుంది.

## ఎలక్ట్రోలైట్ డ్రింక్‌గా నిమ్మరసం


ఎండాకాలంలో నిమ్మరసం తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం వస్తుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నిమ్మరసం, చిటికెడు ఉప్పు, చక్కెర కలిపి తాగితే ఇది ఉత్తమ సహజ ఎలక్ట్రోలైట్ డ్రింక్‌గా పనిచేస్తుంది. డీహైడ్రేషన్‌ను నివారించడానికి దోహదపడుతుంది.

# లాభాలు ఎలా రాబట్టుకుంటారో ఏమో!

గడిచిన రెండేళ్లుగా ప్రపంచ పారిశ్రామిక, సాంకేతిక రంగాలను సునామీలా చుట్టుముట్టేసిన పదం 'కృత్రిమ మేధ' (ఏఐ). డేటా సెంటర్లు, అధునాతన చిప్స్, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) అభివృద్ధి కోసం కంపెనీలు బిలియన్ల కొద్దీ డాలర్లను వరదలా పారించాయి. అయితే, ఈ ఏఐ విప్లవం ఇప్పుడు ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. గతంలో ఉత్సాహంగా పెట్టిన పెట్టుబడులపై ఇన్వెస్టర్లు, కంపెనీల యాజమాన్యాలు ఆలోచనలో పడ్డాయి. అసలు ఇంతటి భారీ పెట్టుబడులకు తగిన ప్రతిఫలం లభిస్తుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రపంచ మార్కెట్లను వేధిస్తున్నాయి.

## పెరుగుతున్న ఉత్కంఠ

ఏఐ రంగంలో మైలురాయిగా భావించే మైక్రోసాఫ్ట్-ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం ఇప్పుడు అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటోంది. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రీసెర్చ్ కలయికగా మొదలైన ఈ బంధం వ్యయ నియంత్రణ వద్దకు వచ్చేసరికి అనిశ్చితి ఎదుర్కొంటోంది. అత్యున్నత స్థాయి ఏఐ వ్యవస్థలను నిర్మించడానికి, శిక్షణ ఇవ్వడానికి అయ్యే ఖర్చు అసాధారణంగా ఉంటోంది. ఒకే మోడల్‌ను ఒక్కసారి ట్రైన్ చేయడానికి వందల మిలియన్ల డాలర్లు ఖర్చవుతుండగా రోజువారీ మిలియన్ల కొద్దీ యూజర్ల ప్రశ్నలకు సమాధానమివ్వడం కంపెనీలకు సవాలుగా మారుతుంది. టెక్ దిగ్గజాల వద్ద నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ ఈ వ్యయం దీర్ఘకాలంలో భారంగా మారుతుందన్న ఆందోళన మొదలైంది.



## స్కేలింగ్ లాస్ ఎం ఎకనామిక్ లాస్

ఏఐ అభివృద్ధిలో ఒక ప్రాథమిక సూత్రం ఉంది. అది 'ఎక్కువ డేటా ం ఎక్కువ గణన సామర్థ్యం = మెరుగైన ఫలితం'. దీనినే స్కేలింగ్ లాస్ అంటారు. కానీ, ఇప్పుడు ఆర్థిక పరిమితులు ఈ సూత్రాన్ని అడ్డుకుంటున్నాయి. నమూనాలు పెద్దవి అయ్యే కొద్దీ, వాటి పనితీరులో వచ్చే మెరుగుదల తగ్గుతూ ఖర్చు మాత్రం విపరీతంగా పెరుగుతోంది. దీంతో కంపెనీలు మోడల్ కంప్రెషన్, ప్రత్యేక అప్లికేషన్లపై దృష్టి సారిస్తున్నాయి.

## పెట్టుబడిపై రాబడి ఎప్పుడు?

సాంప్రదాయ సాఫ్ట్‌వేర్ రంగంలో ఒకసారి ప్రోగ్రామ్ రాస్తే ఎంతమంది వాడుకున్నా అదనపు ఖర్చు నామమాత్రంగానే ఉంటుంది. కానీ ఏఐ అలా కాదు. ప్రతి సెర్చ్, ప్రతి ఇంటరాక్షన్ వెనుక భారీ ఖర్చు ఉంటుంది. దీనిని మానిటైజ్ చేయడం (డబ్బుగా మార్చుకోవడం) ఇంకా ఒక సవాలుగానే ఉంది. సంస్థలకు ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలు దీర్ఘకాలికంగా కనిపిస్తుండగా ఖర్చులు మాత్రం తక్షణమే చెల్లించాల్సి వస్తోంది.

## ఆగిపోని విప్లవం

ఏఐ విప్లవం ఆగిపోతుందని దీని అర్థం కాదు. కానీ, ఇది 'అపరిమిత అవకాశాల' దశ నుంచి 'పరిమిత ఆప్టిమైజేషన్' దశకు చేరుకుంటుంది. పెట్టుబడిదారులు ఇప్పుడు కేవలం సాంకేతిక సామర్థ్యాన్ని మాత్రమే చూడటం లేదు, లాభదాయకత కూడా లెక్కిస్తున్నారు.




## మౌలిక సదుపాయాలు..

ఏఐ రంగంలో మౌలిక సదుపాయాల కల్పన ఒక పెద్ద చిక్కుముడిగా మారింది. ఎన్విడియా, ఏఎండీ వంటి కంపెనీలు ఏటా మరింత శక్తివంతమైన చిప్స్‌ను విడుదల చేస్తున్నాయి. ఇది సాంకేతిక పురోగతికి శుభసూచకమే అయినా, పెట్టుబడి కోణంలో ఒక విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తోంది. రెండేళ్ల క్రితం వందల కోట్లు ఖర్చు చేసి నిర్మించిన డేటా సెంటర్లు నేటి ఏఐ అవసరాలకు (విద్యుత్, కూలింగ్ వ్యవస్థ) సరిపోవడం లేదు. మౌలిక సదుపాయాలు అనేవి దీర్ఘకాలిక ఆస్తులు. కానీ ఏఐ హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ వేగంతో మారిపోతోంది. దీనివల్ల భారీ పెట్టుబడులు పెట్టిన ఆస్తులు త్వరగా వాడుకలో లేకుండా పోతున్నాయి.

# ఏఐ వినియోగంలో భారత్ టాప్.. కానీ..



**కొన్ని నగరాలకే పరిమితమైన టెక్నాలజీ**
**గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగం తక్కువే**
**ఓపెన్‌ఏఐ నివేదికలో వెల్లడి**

న్యూఢిల్లీ: కోడింగ్, డేటా అనాలిసిస్, సంక్లిష్టమైన రీజనింగ్‌లాంటి అంశాల్లో భారత్ ప్రపంచంలోనే అధునాతన ఏఐ మార్కెట్లలో ఒకటిగా ఉంటోందని ఓపెన్ ఏఐ ఒక నివేదికలో తెలిపింది. సంక్లిష్టమైన సవాళ్లను పరిష్కరించేందుకు, అడ్వాన్స్‌డ్ స్థాయిలో ఏఐని తరచుగా యూజర్లు వినియోగించుకోవడంలో టాప్ అయిదు దేశాల్లో భారత్ ఒకటిగా ఉంటోందని పేర్కొంది. అయితే, కృత్రిమ మేధ వినియోగం కొన్ని నగరాలకే పరిమితమవుతోందని, గ్రామీణ.. పట్టణ ప్రాంతాల్లో చాలా తక్కువగా ఉంటోందని వివరించింది. సాటి దేశాలతో పోల్చి చూసినప్పుడు, భారత్‌లో మిగతా ప్రాంతాల కన్నా టాప్ నగరాల్లో ఏఐ వినియోగం 3 రెట్లు అధికంగా ఉంటోందని ఓపెన్‌ఏఐ తెలిపింది. రిపోర్ట్ ప్రకారం కోడింగ్, డేటా అనలిటిక్స్ వినియోగంలో కూడా భారత్‌కి పటిష్టమైన ర్యాంకింగ్ ఉంది. 2026 ఫిబ్రవరిలో ఓపెన్‌ఏఐ కోడెక్స్ (కోడింగ్ టూల్) యాప్‌ను ఆవిష్కరించిన రెండు వారాల్లోనే దీని యూజర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది. అయితే, ఈ వినియోగం అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా, ఒకే రకంగా లేదు. అడ్వాన్స్‌డ్ ఏఐ వినియోగంలో భారీగా అంతరాలు ఉంటున్నాయి.

## మరిన్ని విశేషాలు..

మొత్తం ఏఐ యూజర్లలో 50 శాతం మంది టాప్ 10 నగరాల్లో ఉంటున్నారు, ఢిల్లీ ఎన్‌సీఆర్ అగ్రస్థానంలో ఉంది. అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, జర్మనీలాంటి సాటి దేశాలతో పోలిస్తే దేశీయంగా టాప్ నగరాల్లో ఏఐ వినియోగం 3 రెట్లు ఎక్కువగా ఉంటోంది. దేశ జనాభాలో ఈ నగరాల్లో నివసించే వారి సంఖ్య 10 శాతం లోపే ఉంటుంది. అడ్వాన్స్‌డ్ ఏఐ వినియోగం విషయానికొస్తే అంతరం మరింత ఎక్కువగా ఉంటోంది. వెనుకబడిన నగరాలతో పోలిస్తే టాప్ సిటీల్లో డేటా అనాలిసిస్ వినియోగం 30 రెట్ల వరకు, కోడింగ్ వినియోగం 4 రెట్లు, ఏఐ డెవలపర్ (కోడెక్స్) వినియోగం 9 రెట్లు అధికంగా ఉంది. పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కి ఏఐ సామర్థ్యాలు గణనీయంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్, బెంగళూరు,, ఢిల్లీ, చెన్నైలాంటి కొన్ని పట్టణ ప్రాంత హబ్‌లలో మాత్రమే అవి కేంద్రీకృతమై ఉంటున్నాయి. విద్య, ఆరోగ్యంలాంటి రంగాల్లో అత్యంత అర్థవంతమైన విధంగా ఏఐ వినియోగం పెరుగుతోంది. విద్య విషయంలో తూర్పు రాష్ట్రాలు ముందుంటున్నాయి. విద్యాభ్యాసానికి సంబంధించిన మొత్తం మెసేజీలు జాతీయ సగటైన 20 శాతానికి మించి అస్సాంలో 22 శాతం స్థాయిలో ఉంటున్నాయి. ఒరిస్సా, మణిపూర్, త్రిపుర, చత్తీస్‌గఢ్‌లలో కూడా దాదాపు ఇదే ధోరణి ఉంది. ఆరోగ్యం విషయంలో జమ్మూ కాశ?మర్, పంజాబ్, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, కేరళలాంటి ప్రాంతాల్లో ఏఐ వినియోగం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లో ప్రతి 10 మెసేజీల్లో ఒకటి ఆరోగ్యానికి సంబంధించినది ఉంటోంది. జాతీయ సగటుతో పోలిస్తే ఇది 32 శాతం అధికం. టెక్నాలజీ వినియోగ సామర్థ్యాలు ఎంత విస్తృతంగా అందరికీ అందుబాటులోకి వచ్చాయనే దానిపై భారతదేశపు తదుపరి దశ ఏఐ ప్రస్థానం ఆధారపడి ఉంటుంది. తొలినాటి వినియోగదారుల పరిధిని దాటి ఏఐ ప్రయోజనాలు ఎంత వేగంగా మరింత భారీ స్థాయిలో జనాభాకు అందుబాటులోకి వస్తాయనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ అంతరాలను భర్తీ చేయాలంటే నైపుణ్యాలను పెంపొందించడం, అర్థవంతమైన విధంగా ఉపయోగించుకునేందుకు తోడ్పాటు అందించడం కీలకంగా ఉండనున్నాయి.

# మాక్ యూజర్ల కోసం పెర్ప్లెక్సిటీ 'పర్సనల్ కంప్యూటర్'

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా దూసుకుపోతున్న 'పెర్ప్లెక్సిటీ' టెక్ ప్రపంచంలో మరో సంచలనానికి తెరలేపింది. మాక్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా 'పర్సనల్ కంప్యూటర్' అనే సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను కంపెనీ అధికారికంగా ప్రారంభించింది. ఇది కంప్యూటర్‌లోని ఫైళ్లు, అప్లికేషన్లతో నేరుగా ఇంటరాక్ట్ అయ్యే ఒక ఏఐ ఏజెంట్ అని కంపెనీ తెలిపింది.

## మల్టీ-మోడల్ ఆర్కెస్ట్రేషన్

ఫిబ్రవరిలో కంపెనీ పరిచయం చేసిన 'పెర్ప్లెక్సిటీ కంప్యూటర్' అధునాతన ఆర్కెస్ట్రేషన్ ఫీచర్లను ఇప్పుడు నేరుగా యూజర్ల పర్సనల్ కంప్యూటర్లలో తీసుకువచ్చారు. దీని ప్రత్యేకత ఏమిటంటే.. ఇది కంప్యూటర్‌లోని లోకల్ ఫైల్స్, ఇన్‌స్టాల్ చేసిన యాప్‌లు, వెబ్ కంటెంట్‌ను ఒకే చోట అనుసంధానిస్తుంది. సంక్లిష్టమైన పనులను పూర్తి చేయడానికి ఈ సాఫ్ట్‌వేర్ ఏకకాలంలో మల్టీ ఏఐ ఏజెంట్లను రంగంలోకి దించుతుంది.

## మాక్ మినీతో నిరంతర సేవలు

ఈ సాఫ్ట్‌వేర్ అత్యంత ఆకర్షణీయమైన అంశం దాని 'రిమోట్ యాక్సెస్' సామర్థ్యం. ఒకవేళ మీరు మాక్ మినీలో ఈ సాఫ్ట్‌వేర్‌ను రన్ చేస్తుంటే అది 24/7 అందుబాటులో ఉంటుంది. మీరు ఇంటి బయట ఉన్నప్పుడు కూడా మీ స్మార్ట్‌ఫోన్ ద్వారా వాయిస్ కమాండ్స్ ఇచ్చి మీ కంప్యూటర్‌లోని పనులను పూర్తి చేయవచ్చు లేదా పర్యవేక్షించవచ్చు.




## పర్సనల్ కంప్యూటర్ చేసే పనులు ఇవే..

ఈ ఏఐ అసిస్టెంట్ కేవలం సమాధానాలు చెప్పడమే కాకుండా క్రియేటివ్ పనులను కూడా చక్కబెడుతుంది.

మీ 'టూ-డూ లిస్ట్' సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తుంది. యాపిల్ నోట్స్ లేదా మెసేజెస్ వంటి యాప్‌లను తెరిచి మీకు కావాల్సిన సమాచారాన్ని పంపడం లేదా నోట్స్ సిద్ధం చేయడం వంటివి చేస్తుంది. అస్తవ్యస్తంగా ఉన్న ఫోల్డర్‌లను క్రమబద్ధీకరించడం, ఫైళ్లకు అర్థవంతమైన పేర్లు పెట్టడం వంటి పనులను క్షణాల్లో పూర్తి చేస్తుంది.మొబైల్ నుంచే వాయిస్ ద్వారా పనులను పూర్తి చేసే వెసులుబాటు ఉంది.

## భద్రతే ప్రాధాన్యం

వినియోగదారుల డేటా భద్రత విషయంలో పెర్ప్లెక్సిటీ కఠినమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు చెప్పారు. 'పర్సనల్ కంప్యూటర్ అప్లికేషన్ అత్యంత సురక్షితమైన 'శాండ్‌బాక్స్' వాతావరణంలో పనిచేస్తుంది. ఇది చేసే ప్రతి చర్యను యూజర్లు పర్యవేక్షించవచ్చు. ఏదైనా పొరపాటు జరిగితే వెంటనే మార్పులు చేసే సదుపాయం కూడా ఉంది' అని కంపెనీ స్పష్టం చేసింది. ప్రస్తుతానికి ఈ 'పర్సనల్ కంప్యూటర్' ఫీచర్ పెర్ప్లెక్సిటీ ప్రో చందాదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. వెయిట్‌లిస్ట్‌లో ఉన్న వారికి ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే సాధారణ వినియోగదారులందరికీ అందుబాటులోకి తీసుకురానున్నట్లు కంపెనీ వెల్లడించింది.

# 2 వారాల పాటు ఈ గింజలను తినండి.. శరీరంలో ఎన్నో మార్పులు వస్తాయి..

చిన్నగా కనిపించే ఒక సూపర్ ఫుడ్ శరీరంలో కేవలం రెండు వారాల్లో మార్పులు తీసుకురాగలదా? అవును, అది చియా గింజల వల్ల సాధ్యమే. పోషక విలువలతో నిండిన ఈ గింజల్లో ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. పరిమాణంలో చిన్నవైనా, ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపిస్తాయి. నిపుణుల ప్రకారం, రోజూ ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను 14 రోజుల పాటు తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా శక్తి స్థాయిలు పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు పొందవచ్చు. వీటిలో ఉన్న అధిక ఫైబర్ గట్ (జీర్ణ వ్యవస్థ)లో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడుతుంది. అలాగే నీటిని ఎక్కువగా శోషించుకునే గుణం ఉండటం వల్ల ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది.



## జీర్ణక్రియ మెరుగుపడేందుకు..

అలాగే జీర్ణక్రియ మెరుగుదల విషయంలో చియా గింజలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి ద్రవ్యంలో కరిగే ఫైబర్‌ను అధికంగా కలిగి ఉండటం వల్ల నీటిని పీల్చుకుని జెల్ రూపంలో మారుతాయి. దీంతో మలబద్ధకం తగ్గి, క్రమబద్ధమైన విసర్జనకు సహాయపడుతుంది. అంతేకాకుండా, గట్‌లోని మంచి బ్యాక్టీరియాకు పోషణను అందించి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. అదేవిధంగా హృదయ ఆరోగ్యానికి కూడా చియా గింజలు మేలు చేస్తాయి. వీటిలో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ద్రవ్యంలో కరిగే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు కలిసి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తగ్గుతుంది.

## షుగర్ లెవల్స్ తగ్గేందుకు..

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా ఇవి కీలకంగా పనిచేస్తాయి. చియా గింజలలోని ద్రవ్యంలో కరిగే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మది చేస్తుంది. దీంతో కార్బోహైడ్రేట్ల శోషణ ఆలస్యమై, భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ ఒక్కసారిగా పెరగకుండా అడ్డుకుంటుంది. ఇక చియా గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం తీసుకోవడం ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు టేబుల్ స్పూన్ల చియా గింజలను నీరు లేదా పాలతో కలిపి తీసుకుంటే, వాటి పూర్తి పోషక ప్రయోజనాలను పొందవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు.

